తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం
18 అక్టోబర్ 2025
పేజీలు : 8
Follow :

# దీపావళి పండుగ సురక్షితంగా జరుపుకోవాలి

## ○పెండింగ్ కేసుల పై సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ




కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 (జనం సాక్షి) సాధ్యమైనంత త్వరగా పెండింగ్ కేసులు క్లియర్ చేయాలని ఆదేశించారు.ప్రాపర్టీ నేరాల నియంత్రణపై దృష్టి సారించి ప్రజలకు మెరుగైన సేవలందించాలని, రాత్రి సమయాలలో అనవసరంగా తిరిగే వారి పట్ల చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ ప్రమాదాలను అరికట్టాలని,సైబర్ క్రైమ్ గురించి ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని.దీపావళి పండుగ సందర్భంగా జిల్లా ప్రజలు బాణాసంచా కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకుని పండగలను జరుపుకోవాలని జిల్లాలో జూదంపై ప్రత్యేక నిఘా ఎవరైనా జూదం ఆడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.నెలవారీ సమీక్షా సమావేశంలో భాగంగా అధికారులకు పలు సూచనలు చేసారు.జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర,జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా స్థాయి పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్‌తో పూర్తి పారదర్శక దర్యాప్తు జరగాలని, కేసు నమోదు నుండి చార్జీషీటు వరకు ప్రతి అంశాన్ని కూలంకషంగా పరిశీలించి ఫైనల్ చేయాలని సూచించారు. జిల్లా ఎస్పీ పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరించడానికి అన్ని స్థాయి అధికారులను ఆదేశించారు. పాత, కొత్త కేసులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించే దిశగా పని చేయాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ప్రజలకు అందుబాటులో ఉండి, సత్వర న్యాయం అందించాలనూ స్పష్టంగా సూచించారు.దీపావళి పండుగ సందర్భంగా సురక్షితంగా పండగను జరుపుకోవాలి: పండుగ ఉత్సాహంలో బాణాసంచా కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించండి. స్వయంరక్షణ మరియు ఇతరుల భద్రతను ప్రథమంగా ఉంచి ఆనందంగా పండగను జరుపుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు.అదేవిధంగా, జిల్లాలో జూదంపై ప్రత్యేక నిఘా కొనసాగుతోంది. ఎవరైనా అక్రమంగా జూదం ఆడితే చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పి తెలిపారు.జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు రౌడీలు, సస్పెక్టులు మరియు అనుమానితులపై నిరంతర పర్యవేక్షణ ఉంచి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలతో కట్టడి చేయాలని సూచించారు.ఓపెన్ డ్రింకింగ్, గ్యాంబ్లింగ్, గేమింగ్, మట్కా వంటి అక్రమ కార్యకలాపాలను కఠిన చర్యలతో రూపుమాపాలని ఆదేశించారు.ఫేక్ నంబర్ ప్లేట్లు, నెంబర్ ప్లేట్ల మార్పులపై క్షుణ్ణ తనిఖీ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన చర్యలు చేపట్టుతూ, రోడ్ సేఫ్టీ కమిటీ మరియు సంబంధిత శాఖలతో కలిసి ప్రమాద స్థలాలను పరిశీలించి తగిన భద్రతా చర్యలు అమలు చేయాలని సూచించారు.డ్రంక్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ రోడ్డు భద్రతను పెంపొందించాలి. ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించి సమస్యలను త్వరగా పరిష్కరించాలి.దొంగతనాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి. రాత్రి సమయాల్లో బ్లూ కోల్ట్స్, పెట్రోల్ కార్ సిబ్బంది నిరంతర పహారా నిర్వహించాలి డయల్ 100 కాల్స్ వచ్చిన వెంటనే సంఘటన స్థలానికి చేరి సమస్యలను పరిష్కరించాలి, ఎలాంటి ఆలస్యం వహించరాదు.నాన్ బేలబుల్ వారెంట్లు సాధ్యమైనంత త్వరగా ఎగ్జిక్యూట్ చేయాలి.సీసీటీఎన్ఎస్‌లో ఎఫ్ఐఆర్, సిడిఎఫ్, పార్ట్ 1, పార్ట్ 2, రిమాండ్ డైరీ, చార్జ్‌షీట్, సీసీ నంబర్ వంటి అన్ని వివరాలను రోజువారీగా అప్డేట్ చేయడం ద్వారా పారదర్శకత మరియు సమర్థతను నిర్ధారించాలి.సమావేశంలో కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, ఐపీఎస్, యెల్లారెడ్డి డీఎస్పీ ఎస్. శ్రీనివాస్ రావు, బాన్సువాడ డీఎస్పీ విట్టల్ రెడ్డి, సీఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు, పోలీసు స్టేషన్ ల రైటర్లు మరియు డీపీవో సిబ్బంది పాల్గొనన్నారు.







## రాజన్న ఆలయంలో కోడె మొక్కుల నిలుపుదల

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 (జనంసాక్షి):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో శుక్రవారం భక్తుల మొక్కుబడులైన కోడె మొక్కుబడులను నిలిపి వేశారు. ఆలయంలో రేకుల షెడ్లు తొలగించడం వల్ల భక్తులకు ఇబ్బందులు కలుగుతున్నాయని ఉద్దేశంతో ఆలయ అధికారులు కోడె మొక్కుబడులను నిలిపివేయగా, భక్తులు ఆలయ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం.

## బాతుల కాపరి కరెంట్ షాక్‌తో మృతి



**నాగిరెడ్డిపేట్, అక్టోబర్ 17 జనం సాక్షి.** కరెంట్ షాక్ తో బాతుల కాపరి మృతిచెందిన ఘటన పోచారం గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం చిత్తూరు జిల్లా రామసముద్రం గ్రామానికి చెందిన సయ్యద్ మహమ్మద్ భాష వర్షాకాలం **మిగతా 8లో**

# “పార్కిన్సన్ బాధితులకు ‘డీబీఎస్’ కొత్త ఆశ”

## ○మందులు పనిచేయని దశలోనూ అద్భుత ఫలితాలు

## ○హైటెక్ సిటీ యశోద హాస్పిటల్స్ సీనియర్ న్యూరో సర్జన్ డాక్టర్ రాజేష్ అలుగోలు..




**కరీంనగర్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 17 (జనంసాక్షి) :** మందులకు స్పందించని రోగులకు ‘డీబీఎస్’ చికిత్స అద్భుత ఫలితాలనిస్తోంది. ‘ఇది రోగుల జీవన ప్రమాణాలను దీర్ఘకాలం పాటు మెరుగుపరుస్తుందని హైటెక్ సిటీ యశోద హాస్పిటల్స్ సీనియర్ న్యూరో సర్జన్ డాక్టర్ రాజేష్ అలుగోలు’ తెలిపారు. శుక్రవారం రోజు కరీంనగర్ లోని యశోద హాస్పిటల్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హైటెక్ సిటీ యశోద హాస్పిటల్స్ సీనియర్ న్యూరో సర్జన్ డాక్టర్ రాజేష్ అలుగోలు’ మాట్లాడుతూ... ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందిని పార్కిన్సన్ వ్యాధి వేధిస్తోందని తెలిపారు. గతంలో వృద్ధుల్లోనే కనిపించే ఈ సమస్య, ప్రస్తుతం యువతలోనూ పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోందన్నారు. శరీర కదలికలను నియంత్రించే మెదడులోని భాగాల పై ఈ వ్యాధి ప్రభావం చూపుతుందని ఫలితంగా చేతులు వణకడం, నడకలో ఇబ్బందులు, శరీరం బిగుసుకుపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. వ్యాధి ప్రారంభ దశలో మందులతో నియంత్రించినప్పటికీ, కాలక్రమేణా వాటి ప్రభావం తగ్గుతుందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో శస్త్రచికిత్స ఆధారిత ‘డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్’ (డీబీఎస్) చికిత్స కొత్త ఆశలు రేకెత్తిస్తోందని పేర్కొన్నారు. ఈ విధానంలో మెదడులోని నిర్దిష్ట భాగాల్లో ఎలక్ట్రోడ్లను అమర్చి, ఛాతీలో అమర్చిన చిన్న పరికరానికి అనుసంధానిస్తారు. ఈ పరికరం పంపే విద్యుత్ సంకేతాలు మెదడు కార్యకలాపాలను నియంత్రిస్తా యని తెలిపారు. ఇటీవల అందుబాటులోకి వచ్చిన ‘ఎంఆర్ గైడెడ్ ఫోకస్డ్ అల్ట్రాసౌండ్’ (ఎంఆర్‌జీఎఫ్‌యూఎస్) వంటి ఇతర చికిత్సా విధానాలు పరిమిత ప్రయోజనాలనే అందిస్తున్నాయని పేర్కొన్నారు. సరైన మందులు, వ్యాయామం, ఆధునిక చికిత్సలను సమన్వయం చేసుకుంటే పార్కిన్సన్ బాధితులు సాధారణ జీవితం గడపవచ్చని సూచించారు. ఈ సమావేశంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## మరింత సమర్ధవంతంగా

# సేవలు అందించాలి

## స్పెషల్ బ్రాంచ్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన సీపీ గౌష్ ఆలం




**కరీంనగర్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 17 (జనంసాక్షి):** కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం సోమవారం రోజు స్పెషల్ బ్రాంచ్ కార్యాలయం నూతన భవనాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఇంతకుముందు పోలీస్ కమీషనర్ నివాసం పైన ఉన్న స్పెషల్ బ్రాంచ్ కార్యాలయాన్ని, పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని అమరవీరుల స్మారక భవనంలోకి తరలించారు. ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం పూజా కార్యక్రమాలు నిర్వహించి, నూతన కార్యాలయాన్ని **మిగతా 8లో**

# వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**గంభీరావుపేట అక్టోబర్ 17( జనం సాక్షి):**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని మల్లారెడ్డిపేట, లింగన్నపేట్, ముచార్ల, కొత్తపెల్లి, రాజుపేట, కోలమద్ది, దేశాయిపేటగ్రామాలలో శుక్రవారం రోజు ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ కోమిరిశెట్టి విజయ. తాసిల్దార్ మారుతి రెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ముందుగానే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందని రైతులందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని అమ్ముకొని మద్దతు ధర పొందాలని రైతులు మ్యాచర్ వచ్చేటట్లు చూసుకొని తాలు పొల్లు లేకుండా చూసుకోవాలని కటింగ్ లేకుండా మద్దతు ధర పొందాలని అన్నారు, ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొమ్మిశెట్టి విజయ తిరుపతి. తాసిల్దార్ మారుతి రెడ్డి, ఏపిఎం దేవరాజ్. మార్కెట్ బై చైర్మన్ రాజిరెడ్డి, వ్యవసాయ ఏఈఓ ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు రైతులు హామాలీలు వివేకానంద మహిళా సంఘ సభ్యురాలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బంద్ విజయవంతం చేయండి



**జగిత్యాల అక్టోబర్ 17 (జనం సాక్షి)** :శనివారం బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త బంద్ (బంద్ పర్ జస్టిస్) కు జగిత్యాల జిల్లా విద్యార్థి సంఘాల జేఏసీ మద్దతు తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో న్యాయ విద్యార్థుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కూర్మాచలం ఉమా మహేష్ మాట్లాడుతూ.... స్థానిక సంస్థల ఎన్నికల్లో బీ.సీ లకు న్యాయమైన వాటా దక్కేలా చూడాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. 42% రిజర్వేషన్ ల సాధనైకే బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో తలపెట్టిన బంద్ లో అన్ని వర్గాలు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వాలు మారిన బీసీ ల బతుకులు మారటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బంద్ కు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు జాజాల రమేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎండి అక్రమాలిక్ , బుగ్గారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యకుడు సిగిరి అంజిత్ కుమార్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం

**జమ్మికుంట, అక్టోబర్ 17 (జనం సాక్షి):** కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం సిపిఆర్ పై అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిగా డిప్యూటీ డీఎం అండ్ హెచ్ వో డాక్టర్ చందు, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ లు హాజరయ్యారు. ఈ అవగాహన సదస్సులో డిప్యూటీ డీఎం అండ్ హెచ్ వో చందు, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ లు మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉన్నాను అంటూ ధీమాగా ఉండకుండా వైద్యులు సూచించిన బీపీ, షుగర్ వంటి టాబ్లెట్ లు వేసుకునే వారు ప్రతి రోజు ఉపయోగించాలని, ప్రతి 15-30 రోజులకు ఒకసారి వైద్యునితో పరీక్షలకు నిర్వహించుకోవాలని వారు సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల పరీక్షలు నిర్వహించబడుతాయని,విధిగా పరీక్షలు చేసుకొని మందులు ఉపయోగించాలని వారు అన్నారు.సఫాయి కార్మికులు ప్రతి మున్సిపాలిటీకి సిపాయిగా పని చేస్తారని,ప్రతి ఒక్కరు సిపిఆర్ పై అవగాహన కల్గి ఉండాలని, అత్యవసర పరిస్థితులలో ప్రాణాలను కాపాడేందుకు ఉపయోగపడే సిపిఆర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వారు సూచించారు.కార్డియోపల్మనరీ రీసస్టిటేషన్ (సిపిఆర్) పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉన్నట్లయితే అత్యవసర పరిస్థితుల్లో వ్యక్తుల ప్రాణాలను ఎలా కాపాడగలమో అనే విషయాన్ని గ్రహిస్తే ఆపదలో ఉన్న వ్యక్తిని రక్షించుటకు వీలు కలుగుతుందన్నారు.గుండె కొట్టుకోవడం మందగించినప్పుడు చేసే అత్యవసర ప్రథమ చికిత్స గుండెపోటు అకస్మాత్తుగా సంభవించే సంఘటనల వంటి అత్యవసర పరిస్థితుల్లో సిపిఆర్ చేయడం చాలా ముఖ్యమైన విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలన్నారు.ఈ అవగాహన కార్యక్రమం వైద్యుడు తులసీదాసు కార్మికులకు నిశితంగా వివరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, పంజాల ప్రతాప్ గౌడ్,శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్,సదానందం, హెల్త్ సూపర్ వైజర్ అరుణ,హెల్త్ అసిస్టెంట్ నరేందర్, పారిశుధ్య జవాన్లు,కార్మికులు పలువురు పాల్గొన్నారు.



# "అల్ఫోర్స్ టైనీటాట్స్‌లో క్రియేటివ్ గెలాక్సీని"

## ప్రారంభించిన కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 17 (జనంసాక్షి):** విద్యార్థులకు ప్రాథమిక దశ నుండి సృజనాత్మకంగా పోటీ తత్వాన్నిపెంపొందించాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి తో కలిసి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీ టాట్స్ ప్రాంగణంలో నర్సరీ నుండి రెండో తరగతి విద్యార్థులచే అద్భుతంగా ఏర్పాటు చేసినటువంటి "క్రియేటివ్ గెలాక్సీ" పేరుతో ప్రదర్శన కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులకు తరగతి గదిలోని విషయాలను చాలా విశ్లేషణాత్మకంగా, సమగ్రంగా తెలిపినట్లైతే వారిలో సృజనాత్మకత పెరుగుతుందని గుర్తు చేశారు. తల్లిదండ్రులు సైతం ప్రాథమిక దశ నుండే విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యను అందించడం ద్వారా చదువు పట్ల ఆసక్తితో పాటు విషయాలు నేర్చుకోవడానికి ఉత్సాహాన్ని చూపుతారన్నారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో నరేందర్ రెడ్డి సారథ్యంలో విద్యార్థులకు అత్యుత్తమ ప్రమాణాలతో నాణ్యమైన విద్యను అందించడం కరీంనగర్ జిల్లాకే గర్వకారణమని వారిని కొనియాడారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి అహర్నిశలు కృషి చేస్తున్న ఉపాధ్యాయ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే అన్ని విషయాలను పట్ల ప్రత్యక్ష, పరోక్ష విధానాల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రదర్శనలో భాగంగా వివిధ తరగతి గదులను వివిధ రకాల వస్తువులతో చాలా చక్కగా అలంకరించారు. విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు విషయాలు ఆలోచింప చేసాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేటి బంద్ ను విజయవంతం చేద్దాం



**ముస్తాబాద్ అక్టోబర్ 17( జనం సాక్షి):**బిసీ 42% రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా రేపు తెలంగాణ రాష్ట్ర బంద్‌కు అందరూ సహకరించాలని కోరుతూ శుక్రవారం రోజున ముస్తాబాద్ మండల కేంద్రంలోని పాత బస్టాండ్ లోని వివేకానంద విగ్రహం దగ్గర బిసి నాయకులు ఐక్యత ప్రదర్శన చేయడం జరిగింది. బిసీ రిజర్వేషన్లు కోరకు బిసి సంఘాలన్ని ఒక్కతాటిపైకి వచ్చాయని గ్రామీణ స్థాయిలో బిసీ కుల సంఘాలు, బిసి నాయకులు, బిసి ప్రజలు ఒక్కతాటిపైకి వచ్చి మన హక్కుల కొరకు పోరాడే మంచి తరుణమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసీ సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు కొండ యాదగిరి గౌడ్, జాతీయ బిసి సంఘం యువజన కార్యదర్శి ఈడుగురాళ్ల సురేష్ గౌడ్, జాతీయ బిసీ సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి శీలం స్వామి, జేఏసీ నాయకులు గీస బిక్షపతి, పారిపెల్లి శ్రీనివాస్, తోట ధర్మేందర్, పల్లె సత్యం, యాగండ్ల మల్లేష్, అగుల్ల రాజేశం, యాగళ్ల మల్లేష్ గౌడ్, బిక్షపతి, గీస శంకర్, బిసీ సంఘాల మండల అధ్యక్షులు శీల ప్రశాంత్, పుల్లూరి శ్రీనివాస్ వివిధ సంఘాల అధ్యక్షులు పిట్ల విట్టల్, రాంగోపాల్, పుల్లూరి రవి, పూస బాలయ్య స్వామి రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన... కేటీఆర్



**గంభీరావుపేట అక్టోబర్ 17 (జనం సాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకుడు కరువారి శంకర్ లక్ష్మి దంపతుల కూతురు రమ్య నవీన్ వివాహానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల ఎమ్మెల్యే.. కేటీఆర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారితోపాటు నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు. సెస్ డైరెక్టర్ నారాయణరావు. మాజీ జెడ్పిటిసి కొమిరి శెట్టి విజయ లక్ష్మణ్. వృద్ధాశ్రమ నిర్వాహకులు మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సా గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్ పట్టణ అధ్యక్షులు వెంకట యాదవ్. సెస్ డైరెక్టర్ నారాయణరావు, మండల మహిళా అధ్యక్షురాలు లతరెడ్డి, మాజీమార్కెట్ కమిటీ చైర్మన్ బాలవ్వ, టౌన్ అధ్యక్షురాలు నిరంజని, కొమ్మిశెట్టి లక్ష్మణ్, శివయ్య, బండ రమేష్, చిలక నందం, చిట్టెంపెల్లి రాజు, శ్రీను, అభి లాష్, వికాస్, వెంకటస్వామి గౌడ్,వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటు వచ్చినప్పుడు సిపిఆర్ పై అవగాహన కల్పించిన

## వీణవంక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వైద్యులు



**వీణవంక అక్టోబర్ 17 (జనం సాక్షి)** వీణవంక మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వీణవంక డాక్టర్ల వైద్య బృందంచే గుండెపోటు వచ్చినప్పుడు సిపిఆర్ పై అవగాహనను విద్యార్థి విద్యార్థులకు కల్పించారు.ఇట్టి కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ కె రాజిరెడ్డి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా వైద్యురాలు డాక్టర్ వరుణ మాట్లాడుతు గుండెపోటు వచ్చినప్పుడు అపస్మారక స్థితిలో ఉన్నవ్యక్తిని కాపాడటానికి సిపిఆర్ విధానాన్ని ప్రయోగాత్మకంగా విద్యార్థులకు వివరించారు.సిపిఆర్ మ్యాన్ కిన్ బొమ్మ ద్వారా చేసి చూపించారు.ఒక వ్యక్తి అపస్మారక స్థితిలో ఉన్నప్పుడు వెంటనే 108 అంబులెన్స్ కు ఫోన్ చేసి వ్యక్తిని పిలిచినప్పుడు స్పందన లేకున్నా వ్యక్తి శ్వాసను పరిశీలించి వెంటనే సిపిఆర్ చేయాలని తెలిపారు.సిపిఆర్ విధానము ద్వారా చావు బతుకులో ఉన్న వ్యక్తిని బ్రతికించి వచ్చునని అన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ రజనీకాంత్,డాక్టర్ తేజస్విని,ఆశా వర్కర్లు కళాశాల గ్రంథ పాలకుడు ఎన్ రామ్మోహన్, అధ్యాపకులు రవీందర్,భాస్కర్, కత్తెరశాల శోభన్ బాబు, జయపాల్ రెడ్డి, కరుణ,కల్పన,శైలజ, స్వప్న,రాజశేఖర్,విద్యార్థిని విద్యార్థులు కళాశాల బృందం, వైద్యుల బృందం తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంఘాల బంద్‌ను విజయవంతం చేయాలి

## మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని, (జనంసాక్షి) :** బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన లక్ష్యంగా బీసీ సంఘాల బం ద్ పిలుపులో శని వారం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ప్రతి ఒక్కరు బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. బీసీల రాజ్యాధి.కారం, విద్యా ఉద్యోగాల కోసం బీసీ సంఘాలు కోరుతున్నాయో బీసీల పక్షాల న్యాయమైన కోరిక నెరవేరేందుకు బీసీ సంఘాలు ఇచ్చిన బంద్‌లో మంథని నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు, వ్యాపారులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## పత్తి పంట అమ్మకానికి కాపాష్ కిషన్ మొబైల్ యాప్ పై అవగాహన



**కథలాపూర్ అక్టోబర్ 17( జనం సాక్షి)** కథలాపూర్ మండల కేంద్రంలోని పలు గ్రామాలలోని దూలూరు,దుంపేట, కలికోట, భూషణావుపేట్, గంభీపూర్ గ్రామాలలో పత్తి పంట అమ్మకానికి సంబంధించి కపాస్ కిసాన్ మొబైల్ యాప్ గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. పత్తి పండించిన రైతులు తమ పత్తిని సీసీఐ కి (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) అమ్మాలంటే ముందుగా రైతులు వ్యక్తిగతంగా "కపాస్ కిసాన్ "అనే మొబైల్ యాప్ ను ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకుని తమ యొక్క మొబైల్ నెంబర్ తో లాగిన్ అయి స్లాట్ బుక్ చేసుకుని స్లాట్ బుక్ అయిన తేదీకి మిల్లుకు పత్తిని తీసుకుని వెళ్లగలరు. స్లాట్ బుక్ చేసుకోకుండా వెళ్తే పత్తి కొనుగోలు చేయుటకు అవకాశం లేదు. పత్తి వేసిన రైతుల ఫోన్ నెంబర్ యాక్టివేషన్ లేని వారు ఫోన్ నెంబర్ అప్డేషన్ కోసం మీ వ్యవసాయ విస్తరణ అధికారుల దగ్గరికి వెళ్లి ఫోన్ నెంబర్ ను అప్డేట్ చేసుకోగలరు.మరియు వరి పంట కోతలకు సంబంధించి ముందస్తు జాగ్రత్తలు రైతులకు తెలియజేయడం జరిగింది. వరి పంట కోసేటప్పుడు హార్వెస్టర్ యొక్క ఆర్ బ్లోయర్ ఆన్ లో ఉంచి 17-20 %RPM% ఉండేలాగా చూసుకోవాలని రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే.యోగితా ,ఏఈవోలు కే. సంధ్యారాణి, కే. మౌనిక, డి.సుష్మ శ్రీ, జి.శేఖర్,ఎం. హరీష్ మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

## అఖిల పక్షం ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతి పత్రం




**రుద్రంగి అక్టోబర్ 17 (జనం సాక్షి)**రుద్రంగి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దయ్యాల నారాయణ ఆధ్వర్యంలో సుప్రీమ్ కోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ పై దాడి జరిగిన సంఘటనపై రుద్రంగి మండల అఖిలపక్ష నాయకులతో కలిసి శుక్రవారం తాసిల్దార్ పుష్పలత కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చీఫ్ జస్టిస్ బీహార్ గవాయి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య, కాంగ్రెస్ మండల బీసీ అధ్యక్షుడు గండి నారాయణ, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు దయ్యాల కమలాకర్, బిజెపి మండల ఉపాధ్యక్షుడు గండి శ్రీనివాస్, కొమురెల్లి శంకర్, మాజీ సర్పంచ్ మాడిశెట్టి ఆనందం, గంగం మహేష్, ఎంఆర్పిఎస్ మండల ఉపాధ్యక్షుడు తర్రే లింగం, ఎర్రం నరసన్న, కంటె రెడ్డి, బండారి నరసయ్య, దయ్యాల శ్రీనివాస్, ఇప్ప నరేష్, గడ్డం గణేష్, నేదురి సునీల్,అక్కనపెల్లి నరసింగరావు, అచ్యుత్,నరసయ్య ఓద్దారం రమేష్, దయ్యాల జాన్,రాగుల కొండయ్య,గొల్లెం నర్సింగ్, తుమ్మనపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి బీసీ బంద్‌కు కాంగ్రెస్ పార్టీ మద్దతు

### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్



**హుజురాబాద్, అక్టోబర్ 17 ( జనం సాక్షి)** నేటి బీసీ సంఘాలు ఇచ్చిన తెలంగాణ బంద్ కు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ తరుపున మద్దతు తెలుపుతున్నామని నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో కామారెడ్డి సభలో బీసీ డిక్లేరేషన్ ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42 శాతం అమలు చేసేందుకు ప్రభుత్వం తరపున అన్ని పూర్తి చేశామని,ఈ మేరకు ప్రభుత్వం ఇంటింటి కులగణన సర్వేను పక్కగా చేశామని,అనంతరం శాసనసభలో బీసీ బిల్లులను ఆమోదించామని,లోకల్ బాడీ ఎన్నికల్లో వాటిని అమలుచే సందుకు ప్రత్యేక జీవో కూడా విడుదల చేశామని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే గవర్నర్,రాష్ట్రపతి దగ్గరికి పంపిన బీసీ బిల్లులను వెంటనే ఆమోదించాలని డిమాండ్ చేశారు.బీసీల పట్ల నిజమైన చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీకి,ప్రభుత్వానికి మాత్రమే ఉందని దానికోసం కోర్టులో కూడా బలమైన వాదనలు వినిపించామనీ అన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి మట్టి ప్రమిదలను ఉపయోగించారు



**రుద్రంగి అక్టోబర్ 17 (జనం సాక్షి)** రుద్రంగి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో దీపావళి పండగను పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణకై మట్టి ప్రమిదలను ఉప్పులూటి వినయ్ విద్యార్థుల చేత మట్టి ప్రమిదలను తయారు చేయు విధానం చూపిస్తూ నేర్పిస్తూ పర్యావరణ పరిరక్షణకై విద్యార్థుల భాగస్వామ్యాన్ని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే సమ్మిరెడ్డి సార్ గారు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

## వరి పంటకు మద్దతు ధర పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 (జనం సాక్షి)**సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం, క్యాంప్ కార్యాలయం సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పౌరసరఫరాల సంస్థ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసిన వరి పంటకు మద్దతు ధర పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ యొక్క పోస్టర్లు జిల్లాలోని ప్రతీ పి.పి.సి. సెంటర్లకు సరఫరా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వి.విక్టర్, జిల్లా పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీకాంత్, డి.సి.ఎస్.ఓ వెంకటేశ్వర్లు, డి.ఆర్.డి.ఏ సురేందర్ తదితరులు ఉన్నారు.

## తాసిల్దార్‌కు వినతి పత్రం



**ముస్తాబాద్ అక్టోబర్ 13 (జనం సాక్షి):**భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయి మీద జరిగిన దాడిని ఖండిస్తూ ఈ సందర్భంగా ముస్తాబాద్ మండల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్మేట రాజు, మాట్లాడుతూ చీఫ్ జస్టిస్ గారి మీద జరిగిన దాడి దళితుల మీద ప్రజాస్వామ్యం మీద రాజ్యాంగం మీద దాడిగానే భావిస్తున్నామని అన్నారు. ఈ దాడి మీద లోతైన విచారణ జరిపించి దాడి చేసిన రాకేష్ కిషోర్ పై దాడి వెనుకున్న శక్తులను శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయంలో అయ్యప్ప తాసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా దండోరా నాయకులు చుంచు మల్లన్న, సడిమెల శోభారాణి, ముక్క నర్సింలు, మహిళలు పాల్గొన్నారు

## ప్రథమ చికిత్స, సీపీఆర్ పై అవగాహన



**పెద్ద కొడప్గల్ అక్టోబర్ 17 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం ప్రథమ చికిత్స, సీపీఆర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శ్వాస సమస్యలు, పిట్స్ గురించి అవగాహన కల్పించి, ప్రమాద సమయంలో ప్రథమ చికిత్స చేయు విధానం, సీపీఆర్ చేయు విధానాన్ని 108 ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ బాలరాజు వివరించారు. నాటు వైద్యానికి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పైలట్ శంకర్, అధ్యాపక బృందం, సిబ్బంది ఉన్నారు.

## సీఎంఆర్ రిలీఫ్ చెక్కులు పంపిణీ

**ముస్తాబాద్ అక్టోబర్ 17 (జనం సాక్షి):** ముస్తాబాద్ మండల్ అవునూర్ గ్రామంలో ఆరోగ్యం బాగాలేక హాస్పిటల్ లో చికిత్స చేసుకున్న ప్యారం బాల్ లక్ష్మి లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తుల నవీన్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తొండల శీను బత్తుల భూమయ్య పాల్గొనడం జరిగింది



## బిసి బందుకు తెలంగాణ ప్రజా ఫ్రంట్ మద్దతు

### కరీంనగర్ జిల్లా ప్రధానకార్యదర్శి అంజన్న



**వీణవంక అక్టోబర్ 17 (జనం సాక్షి)**వీణవంక మండల కేంద్రంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు 42% రిజర్వేషన్ ఇవ్వాలని రాష్ట్ర శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానించింది.బీసీలకు 42% శాతాన్ని చట్టంగా జీవో నంబర్ 9 ని విడుదల చేసింది.బీసీలకు స్థానిక సంస్థల తోపాటు విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు 42 శాతం చేయడాన్నీజీర్ణించుకోలేని జాగృతి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన కొందరు వ్యక్తులు హైకోర్టుకు పోగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చెల్లదు అని కొన్ని వారాలు హైకోర్టు స్టే ఇచ్చింది.స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని బీసీ సంఘాలు అక్టోబర్ 18న రాష్ట్ర బందును ప్రకటించాయి.రాజకీయ పార్టీలురాజకియ పార్టీలు ఓట్ల రాజకీయ లబ్ధిని మానుకోవాలి నిస్వార్ధంగా చిత్తశుద్ధితో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి.కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా బీసీలకు రిజర్వేషన్లు విద్యా, ఉద్యోగాలు రాజకీయంగా 42 శాతం చేయాలని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని 18న జరిగే బందుకు తెలంగాణ ప్రజా ఫ్రంట్ కరీంనగర్ జిల్లా కమిటీ సంపూర్ణ మద్దత్తు తెలుపుతూన్నాం అని వారు అన్నారు. రైతులు ప్రజలు విద్యార్థులు ప్రజాసామికవాదులు మేధావులు యువత బందులో పాల్గొనాలని వారన్నారు.

## 'బీసీల తెలంగాణ నేటి బందుకు మద్దతు'

### ప్రజామిత్ర రాష్ట్ర అధ్యక్షుడు కొరివి వేణుగోపాల్

**కరీంనగర్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 17 (జనంసాక్షి) :** బీసీల తెలంగాణ శనివారం రోజు బందుకు ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ తరఫున సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ అన్నారు.శుక్రవారం రోజు ప్రజామిత్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 42 శాతానికి రిజర్వేషన్ పెంచి అసెంబ్లీలో బిల్లు పాస్ చేసి గవర్నర్ ఆమోదానికి పంపడం జరిగిందన్నారు.గవర్నర్ ఇట్టి బిల్లును ఆమోదించకుండా ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా కు పంపించడం జరిగిందని, అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారి చేసి జీవో 9 ద్వారా మరల 42 శాతానికి ఆమోదం చేసి ఎన్నికల ప్రక్రియను ప్రారంభించారు.ఇట్టి జీవో 9పై దీన్ని వ్యతిరేకించే వారు తెలంగాణ హైకోర్టులో సవాల్ చేసినారు. సుప్రీంకోర్టు గత 1992 ఇందిరా సహాని తీర్పు రిజర్వేషన్ల ప్రక్రియ 50% దాటకూడదని ఉన్నందున తెలంగాణ హైకోర్టు ఇట్టి జీవో 9 పై స్టే చేయడం జరిగిందన్నారు. ఇది కాక విద్యా, ఉద్యోగ రంగాల్లో బీసీలకు మన రాష్ట్రంలో 27% రిజర్వేషన్ ఉన్నదన్నారు. కనుక భవిష్యత్తులో అన్ని రంగాలలో 42 శాతం రిజర్వేషన్ల సాధనకు పార్లమెంటులో యాక్ట్ తీసుకురావడానికి నేటి బీసీల తెలంగాణ బందుకు ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ మద్దతు తెలుపుతుందన్నారు. ఈ బంద్ లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ మీడియా సమావేశంలో సిగిరి శ్రీధర్, గజ్జల రవీందర్, కట్ట శ్రీనివాస్, సిహెచ్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ బంద్ లో కరీంనగర్ బీసీ కులస్తులంతా పాల్గొనాలి

## బీసీల ఉద్యమాలన్నింటికీ బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది

## జమ్మికుంట సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్



జమ్మికుంట, అక్టోబర్ 17 (జనం సాక్షి):కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని ఎంపిఆర్ గార్డెన్లో నిర్వహించిన బీసీ కులస్తుల ఐక్యవేదిక సభలో సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్,కొత్తపల్లి మాజీ సర్పంచ్ బొద్దుల రవీందర్,మాజీ ఎంపిటిసి తోట లక్ష్మణ్ లు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణలో బిసి జేఏసీ ప్రకటనతో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ తీసుకున్న నిర్ణయం అమలు కాకుండా జరుగుతున్న కుట్రలకు నిరసనగా రేపు 18 - 10 - 2025 రోజున బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు బీసీ కులస్తులు తెలంగాణలో బంద్ పాటించాలన్నారు.దేశంలో ఎస్సీ, ఎస్టీ కులాల మాదిరిగానే బీసీలు కూడా పేదరికంలో మగ్గుతున్నారనిసామాజికవెనుకబాటుకుగురవుతున్నారని,అలాంటప్పుడు వారికి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించడంలో తప్పు ఏమిటి ప్రశ్నించారు.అనంతరం 18 జరిగే రాష్ట్ర బంద్ లో అన్ని ప్రాంతాల్లోని బీసీలు స్వచ్ఛందంగా పాల్గొని బంద్ ను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే బీసీ కులాలుకు చెందిన ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, స్వచ్ఛంద- సామాజిక సేవ కార్యకర్తలు, వివిధ సంఘాల్లో పనిచేస్తున్న నాయకులు ఈ బంద్ లో పాల్గొని బీసీ ఉద్యమాలకు అండగా నిలవాలని వారిని కోరారు.రాబోయే కాలంలో రాష్ట్రవ్యాప్తంగా జరిగే బీసీ ఉద్యమాల్లో బి ఆర్ ఎస్ పార్టీ ఒక ప్రధాన పాత్ర పోషించబోతుందనే విషయాన్ని కూడా మీకు ఈ సందర్భంగా తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పొనగంటి సంపత్,బొద్దుల రవీందర్,తోట లక్ష్మణ్,సైదాబాద్ మాజీ సర్పంచ్ రాజారాం, మడిపల్లి మాజీ సర్పంచి పరశురాములు గౌడ్,యోబుసి కౌశిక్, దయ్యాల శ్రీనివాస్,ఆకుల నారాయణ,పొనగంటి సందీప్,పొనగంటి శ్రీధర్,నీరటి సతీష్,మొగిలి, పనికార్ రమేష్ పొనగంటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఆకునూరు విద్యార్థి బొడిగె లహరి ఎంపిక



సైదాపూర్ అక్టోబర్ 17 (జనం సాక్షి) మండలం లోని ఆకునూరు ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న బొడిగె లహరి ఎస్ జి ఎఫ్ అండర్ 17 విభాగంలో రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక కాగా శుక్రవారం వాలీబాల్ సీనియర్ క్రీడాకారుడు హన్మండ్ల భాస్కర్ లహరిని అభినందించారు ఈ సందర్భంగా హన్మండ్ల భాస్కర్ మాట్లాడుతూ ఈనెల 18 నుండి 20 వరకు మహబూబ్ నగర్ జిల్లా రాజాపూర్ మండలంలోని తిరుమల పూర్ ఉన్నత పాఠశాలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటుందని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని తద్వారా ఆత్మస్థైర్యం పెరుగుతుందని అన్నారు. రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షి%శీ%చారు.

## యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బోనాల పవన్



మంథని, (జనంసాక్షి) : ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు సూచనల మేరకు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాలనుసారం జిల్లా కమాన్ పూర్ మండల యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ గా మండల కేంద్రం పరిధిలోని కిష్టం పల్లె కు చెందిన బోనాల పవన్ ను, కో కో ఆర్డినేటర్ గా సుభాష్ నగర్ కు చెందిన పొన్నం మణిదీప్ లను నియమించినట్లు యూత్ కాంగ్రెస్ కమాన్ పూర్ మండల అధ్యక్షులు రెబల్ రాజ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## రేపటి రోజు బీసీ రిజర్వేషన్లపై బందు విజయవంతం చేయండి. మండల యువజన నాయకులు

గంభీరావుపేట అక్టోబర్ 17 (జనం సాక్షి):రేపటి రోజు చేపట్టబోయే బీసీ రిజర్వేషన్ల అమలుకై బీసీ సంఘాలన్నీ ఏకం కావాలని, రాష్ట్రవ్యాప్తంగాబంద్ పిలుపుమేరకు, గంభీరావుపేట మండలంలో బీసీ సంఘాల , రిజర్వేషన్ల కొరకై రేపటి బంద్ విజయవంతం చేయండి, అని మండల యువ నాయకులు పిలుపునిచ్చారు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుకై తెలంగాణ సమాజమంతా మరోసారి తెలంగాణ ఉద్యమం లాగా ఉద్యమించాలని అన్ని రాజకీయ పార్టీలు అంగీకారం దీనికి మద్దతు ఇవ్వాలని రేపటి బందులో బీసీ సంఘాలు నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు,

## మున్సిపల్ కార్మికులను పర్మిట్ చేయాలి- రాజనర్సు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 (జనం సాక్షి)మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఆలోపు పక్క రాష్ట్రంలో ఇస్తున్న విధంగా 24 వేల రూపాయలు ఇవ్వాలని,తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఐదవ మహాసభలు రంగారెడ్డి జిల్లా తుర్కయంజల్ పూర్ రామన్న గూడ కాలనిలో సాని చాలా సాని ఫంక్షన్ హాల్ లో అక్టోబర్ 14- 15 రెండు రోజులు మున్సిపల్ మహాసభలు జరిగినాయి ఈ మాహ భలో కందారపు రాజనర్సును రాష్ట్ర కార్యదర్శిగా రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పాలడుగు భాస్కర్, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జనగాం రాజమల్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్కింగ్ ప్రెసిడెంట్ పాలడు సుధాకర్,, వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో స్థానిక కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ 30 మంది రాష్ట్ర కమిటీ నాయకులకు శుభాకాంక్షలురాష్ట్ర కమిటీ సభ్యులకు మరియు కామారెడ్డి నుండి రాష్ట్ర కమిటీ కార్యవర్గ సభ్యులు ఎండి మహబూబ్ అలీ, గుర్రందీవెన, కె వీరయ్య, నడిపినరసవ్వ, 130 మందితో ఏర్పడినరాష్ట్ర కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని జిఒ 60 ప్రకారం కేటగిరి వేతనాలు ఇవ్వాలని, రెండో పి ఆర్ సి లో మున్సిపల్ కార్మికులకు కేటగిరి వేతనాలు ఇవ్వాలి మహిళల పట్ల వేధింపుల చట్టం 2013 ప్రభుత్వం మహిళలకు రక్షణ కల్పించాలని, అన్ని ప్రభుత్వ ప్రవేట్ సంస్థలలో అమలు చేయాలి మున్సిపల్ కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, మున్సిపల్ కార్మికులకు డబల్ బెడ్ రూమ్ లు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, స్థలాలు లేని వారికి మున్సిపల్ కాలనీలో కట్టివ్వాలని, ప్రజాపాలన పేరుతోటి అధికారం రావడానికి మా శ్రమ ఉన్నదని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందుకే ఎన్నికల ముందు తమ మెనీ పేస్టోలో మున్సిపల్ కార్మికుల పర్మినెంట్ చేస్తామని కలిసివేతరం 26,000 కలుస్తామని పెట్టినారు.ఇచ్చిన మాట ప్రకారం పర్మినెంట్ చేయాలి ఆ లోపు కలిసి వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి చేయని యెడల దశలవార పోరాటాలు చేస్తామని అప్పటికి సమస్యలు పరిష్కారం కాకపోతే సమ్మెకు పోవడానికి సిద్ధంగా ఉంటామని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుందని ఈ మహాసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిందిని అన్నారు. కేవలం కామారెడ్డి మున్సిపాలిటీల్లో స్థానిక సమస్యలు పరిష్కరించుకుండా కార్మికులను ఇబ్బంది పెడుతున్నారు. ముఖ్యంగా కామారెడ్డి మున్సిపల్ లో చనిపోయిన కార్మికులు మరియు 60 సంవత్సరాలు నిండిన కార్మికులు ఇంటిలో నుండి ఒక్కరికి ఉద్యోగం ఇవ్వాలి అని నిబంధన ఉన్న దాదాపు 38 మందిని వారసులను తీసుకోవడం లేదు ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే మరియు జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని కార్మికుల కుటుంబాల ఆదుకోవాలని వారిని కోరుచున్నారు ఈ కార్యక్రమంలో ఎండి మహబూబ్ అలీ, నడిపి నరసవ్వ, వీరయ్య, బొకే జ్యోతి, బంగారుగళ్ల రాజవ్వ, దండు రాజమణి, గురజాల నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలుకు వ్యతిరేకంగా ఉన్న బీజేపీని గద్దె దింపాలి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 (జనం సాక్షి)ఈరోజు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.బిసి రిజర్వేషన్ల సాధనకు వివిధ బిసి సంఘాలతో ఏర్పడిన బిసి ఐక్య కార్యాచరణ కమిటీ'బిసి జెఎసి బంద్ ఫర్ జస్టిస్ పేరుతో ఈ నెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్ కు భారత రాష్ట్ర సమితి మరియు కామారెడ్డి మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుంనామాని, బంద్ లో ప్రత్యక్షంగా కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా పాల్గొంటామని బిఆర్ఎస్ యూత్ పట్టణ అధ్యక్షుడు చెలిమెల భాను ప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ యూత్ పట్టణ అధ్యక్షుడు చెలిమెల భాను ప్రసాద్ మాట్లాడుతూ బిసి రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమ తరహాలోనే ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలని సూచించారు. బిసి బిల్లులను ఆమోదించి, రిజర్వేషన్లను మరియు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వంపైన ఉందని స్పష్టం చేశారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జీవోతో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద హైకోర్టు స్టే విధించడంతో, రిజర్వేషన్ల అమలు, స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయాయి. దీనికి ప్రధాన కారణం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమేనని. ఇప్పటికైనా రాష్ట్రం నుండి ప్రాతినిథ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు,కేంద్ర మంత్రులు నైతిక బాధ్యత వహించి, వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన, సర్వే నిర్వహించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు కేంద్రానికి పంపించినా స్పందించలేదన్నారు. శాసనసభలో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించి ఆర్డినెన్స్ చేసి గవర్నర్కు పంపించినా ఆమోదించకపోవడం వల్లే రిజర్వేషన్లు ఆగిపోయాయన్నారు. బీజేపీ కులతత్వ, మనువాద పార్టీ అయినందున, కుల వ్యవస్థ, అసమానతలు ఉండాలని, మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని కోరుకుంటుందని ఆరోపించారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళలకు రావాల్సిన హక్కులన్నింటినీ కాలరాస్తున్నదని ధ్వజమెత్తారు. బీసీల పట్ల బీజేపీ కి చిత్తశుద్ధి ఉంటే తొమ్మిదవ షెడ్యూలులో చేర్చేందుకు రాజ్యాంగ సవరణ ద్వారా అవసరమైతే కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటును సమావేశపరిచి, ఆ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. రిజర్వేషన్లు 50 శాతం పరిమితి పేరుతో ఏళ్ళ తరబడి బిసిల రిజర్వేషన్ పెంపు అంశాన్ని నాన్చడం ఏ మాత్రం తగదన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల ఈడబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ వర్తింపులో ఈ పరిమితిని ఇప్పటికే దాటి పోయిన విషయాన్ని పరిగణలోకి తీసుకో వాలన్నారు.గవర్నర్ వద్ద పెండింగ్ ఉన్న బిల్లులు నిర్ణీత కాలపరిమితి లోగా ఆమోదం లభించకపోతే, నోటిఫై చేయవచ్చని తమిళనాడు కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పరిశీలించాలన్నారు.రాష్ట్రం నుండి ప్రాతినిథ్యం వహిస్తున్న బీజేపీ కేంద్ర మంత్రులు, ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి తేవడానికి ఎటువంటి ప్రయత్నమూ చేయలేదన్నారు. కేంద్రంలో అధికారంలో బీజేపీ ఉండడం వల్లనే ఈ రోజు ఈ రిజర్వేషన్లు అమలు కాని పరిస్థితి ఏర్పడిందని, బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు కావాలంటే రాష్ట్రంలో, కేంద్రంలో బీజేపీని భూస్థాపితం చేయాలని అన్నారు.బిసి జెఎసి బిఆర్ఎస్ తో కలిసి వచ్చే అన్ని రాజకీయ పార్టీలను మరియు సంఘాలతో పాటు బందులో పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ యూత్ ఉపాధ్యక్షులు గడికింది చంద్రకాంత్ యూత్ ప్రచార కార్యదర్శి తోట సంగమేశ్వర్, యూత్ కోశాధికారి నీరడి సాయి బిఆర్ఎస్ యూత్ నాయకులు పరశురాంగౌడ్, షేక్ సమీర్, రాజుకుమార్, ఆనంద్, శ్రవణ్, నిశ్వంత్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# చీఫ్ జస్టిస్ పై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి




రాయికల్ అక్టోబర్ 17(జనం సాక్షి ):భారత అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులో చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి పై బూటు విసిరి దాడికి పాల్పడ్డ అడ్వకేట్ రాకేష్ కిషోర్ ని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకుజగిత్యాల జిల్లా రాయికల్ మండల్ తహసిల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దొబ్బల వేణుగోపాల్ ఆధ్వర్యంలో నిరసన ధర్నాను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఎమ్ఎస్పి జిల్లా అధ్యక్షుడు దుమల గంగారాం, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయి దళితుడు కావడం వల్లనే ఈ దాడి జరిగిందని అన్నారు. గవాయ్ స్థానంలో అగ్రకులాలకు చెందిన జడ్జి ఉంటే ఈ దాడి జరిగి ఉండేది కాదని అన్నారు. గవాయిపై జరిగిన దాడితో దళితుల ఆత్మగౌరవం ప్రమాదంలో పడింది అని అన్నారు. దళితులు ఉన్నత స్థానంలో ఉండడాన్ని ఉన్నత వర్గాలకు చెందిన శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయని, ఈ సంఘటన జరిగి పది రోజులు గడుస్తున్న ఇప్పటికీ నేరస్తుడి మీద కేసులు పెట్టక పోవడం, అరెస్ట్ చేయకపోవడం దుర్మార్గమని అన్నారు. ఎన్నో సంఘటనల మీద కేసులు సుమోటో గా తీసుకుంటున్నటువంటి పోలీసు వ్యవస్థ అలాగే న్యాయవ్యవస్థలు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి మీద దాడి జరిగితే ఎందుకు సుమోటోగా తీసుకోవడం లేదని ప్రశ్నించారు.సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడిపై కేసు నమోదు చేయకపోతే ఈదేశంలో సామాన్యుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందని ప్రశ్నించారు . ఇకనైనా తక్షణమే దాడి చేసిన నిందితుడిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని , వెంటనే కేసు నమోదు చేయాలని అలాగే ఈ సంఘటన వెనుక ఉన్న శక్తులను గుర్తించడానికి సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జితో కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.సిజే పై దాడి చేయడం అంటే యావత్తు న్యాయ వ్యవస్థ మీద, భారత రాజ్యాంగం మీద ప్రజాస్వామ్య స్ఫూర్తి మీద దాడి చేయడమేనని, ఇలాంటివి ఈ వ్యవస్థకు అత్యంత ప్రమాదకరమైనదని మండిపడ్డారు. రాజ్యాంగ విలువల పట్ల లోతైన అవగాహన, సామాజిక న్యాయం పట్ల స్పష్టత, ఎన్నో చారిత్రాత్మకమైన తీర్పులు వెల్లడించిన జ్ఞాన సంపన్నుడిగా పేరుగాంచిన, రాజ్యాంగమే ప్రామాణికంగా భావించే న్యాయ కోవిదుడిపై దాడికి దిగడం అనాగరికమైన చర్య అని, ఈదాడికి పాల్పడ్డ నిందితుని అరెస్ట్ చేసేంతవరకు, దళితులకు రక్షణ కల్పించేంతవరకు ఈ పోరాటం ఆగదని అన్నారు. మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు అక్టోబర్ 27న లక్షలాది మందితో హైదరాబాదులో దళితుల ఆత్మగౌరవ ప్రదర్శనను నిర్వహించి తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాయికల్ మండల ప్రధాన కార్యదర్శి బెక్కెం వెంకటేష్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు పాలేపు బాలరాజ్ లింగంపెల్లి రాజేష్ నిఘా రాజేష్ బిరుదుల హరీష్ రేవా వెంకటేష్ బిరుదుల శేఖర్ దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌పై కాంగ్రెస్ పార్టీ నాయకుల ఫిర్యాదు




కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 (జనం సాక్షి)ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వాఖ్యలు చేసిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు కైలా శ్రీనివాసరావు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ సభ్యులు సామాజిక మాధ్యమాల్లో పెట్టిన ప్రోకేటివ్ పోస్టులపై జిల్లా ఎస్పీకిఫిర్యాదు చేశారు.సోషల్ మీడియాలో వేర్వేరు వర్గాల మధ్య విద్వేషాన్ని రెచ్చగొట్టడం, శాంతి భద్రతలకు భంగం చేయడం,ప్రభుత్వాన్ని అపఖ్యాతి పరచడంవంటివిషయాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినతి,బీఆర్ఎస్ పార్టీ సభ్యులు మరియు అనుచరులు, పార్టీ ప్రతినిధి కల్వకుంట్ల తారక రామారావు మార్గదర్శకత్వంలో, సామాజిక మాధ్యమాల ద్వారా ఉద్దేశపూర్వకంగా దూషణాత్మకమైన, అబద్ధత కలిగించే పోస్టులు చేస్తున్నారని ఎస్పీ దృష్టికి తీసుకురావడం జరిగింది.ఈ ఫిర్యాదు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పై అవమానకరంగా, తప్పుడు ఆరోపణలతో రూపొందించబడి ప్రజల్లో ఉద్రిక్తత మరియు అశాంతిని సృష్టించాలనే ఉద్దేశ్యంతో ఉన్నట్లు ఈ పోస్టులు కనిపిస్తున్నాయి. అని తెలపారు.ఆ పోస్టులలో నిరాధార ఆరోపణలు, అసభ్య పదజాలం, తప్పుదారి పట్టించే కథనాలు ఉండి, ఇవి ముఖ్యమంత్రి ప్రతిష్టను దెబ్బతీసే ఉద్దేశ్యంతో మరియు ప్రజల మధ్య విద్వేషాన్ని రెచ్చగొట్టే విధంగా ఉన్నాయని.ఇలాంటి పోస్టులు ముఖ్యంగా ట్విట్టర్ వంటి అధికారిక సామాజిక మాధ్యమ వేదికలలో విస్తృతంగా ప్రచారం చేయబడుతున్నాయి.ఈ పోస్టులు బీఆర్ఎస్ పార్టీ అధికారిక హ్యాండిల్‌లో, కేటీఆర్ మరియు ఆయన అనుచరుల ద్వారా పోస్ట్ చేయబడ్డాయి.సంబంధిత పోస్టుల లింకులు మరియు టెక్స్ట్ మెసేజ్‌లు ఎస్పీకి సమర్పించారు.ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుని, సంబంధిత బిఎన్ఎస్ఎస్ మరియు సమాచార సాంకేతిక చట్టాల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు.పోస్టుల లింకులను అందజేస్తూ, వాటిపై దర్యాప్తు జరిపి, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరాం గతంలో కూడా ఇలాంటి ఫిర్యాదులు ఎస్పీ దృష్టికి తీసుకువచ్చినప్పటికీ తగిన చర్యలు తీసుకోబడలేదు. కాబట్టి ఈసారి వెంటనే చర్యలు తీసుకోవాలని తెలిపారన్నారు.ఇట్టి కార్యక్రమంలో పండ్ల రాజు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్,,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనె శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు చాట్ల రాజేశ్వర్, రవీందర్ గౌడ్, సిరాజుద్దీన్, సర్వర్,చందు,సత్యం, రఫీ, అజ్మత్,లక్కపత్రిని గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# జంలం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం




ఎడపల్లి, అక్టోబర్ 17 ( జనం సాక్షి ) : లయన్స్ క్లబ్ ఆఫ్ ఎడపల్లి అధ్వర్యంలో ఎడపల్లి మండలం జంలంలో శుక్రవారం డయాబెటిక్ క్యాంప్, ఉచిత మొబైల్ కంటి స్క్రీనింగ్ క్యాంప్ లను లయన్స్ క్లబ్ ఆఫ్ ఎడపల్లి ఆధ్వర్యంలో నిర్వహించారు. డా.సతీష్ వైద్య పరీక్షలు నిర్వహించి సుమారు 42 మందికి కంటి పరీక్షలు చేయగా అందులో 12 మందికి మోతె బిందు గుర్తించి వారిని ఉచిత కన్ను శస్త్ర చికిత్స నిమిత్తం బోధన్ లయన్ హాస్పిటల్ కి రిఫర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమ%శీ%లో లయన్స్ క్లబ్ ఆఫ్ ఎడపల్లి అధ్యక్షురాలు పుష్పలత, సెక్రటరీ మెర్సీ, కోశాధికారి శంకర్, కో-ఆర్డినేటర్ సూర్యనారాయణ, గంగారెడ్డి, కాశీనాథ్, ప్రకాష్, మనోజ్, పీఆర్వో రాకేష్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు వెంకటాపూర్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం



మంథని, (జనంసాక్షి) : ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సహకారంతో ప్రతిమ హాస్పిటల్ కరీంనగర్ వారి సౌజన్యంతో మంథని మండలం వెంకటాపూర్ గ్రామం లో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో... ఆరెంద, మల్లారం, వెంకటాపూర్ స్వర్ణపల్లి, నాగెపల్లి,అడివి సోమన్పల్లి, ఖట్టుపల్లి, ఖాన్సాయిపేట్ గ్రామాల ప్రజలు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## విద్యుత్ జాగ్రత్తలపై పొలం బట కార్యక్రమం




సైదాపూర్ అక్టోబర్ 17( జనం సాక్షి) సైదాపూర్ మండలంలో ఏ ఈ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున సైదాపూర్ వెంకే పల్లి దుద్దెనపల్లి గ్రామాలలో విద్యుత్ సమస్యలు మరియు జాగ్రత్తలపై పొలం బాట కార్యక్రమం నిర్వహించారు శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి విద్యుత్ సమస్యలు ఉన్న ట్రాన్స్ఫార్మర్ల వద్దకి విద్యుత్ సిబ్బంది వచ్చి లూజ్ వైర్లు మరియు వంగిపోయిన పోళ్లను సరి చేస్తున్నామని తెలిపారు గ్రామాలలో ఇలాంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకురావాలని కోరారు రైతులు స్వచ్ఛందంగా ప్రతి మోటార్ కెపాసిటర్ బిగించుకోవాలని ఈ కార్యక్రమంలో సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్లు సుధాకర్ సదయ్య లైన్ ఇన్స్పెక్టర్ ఆది బాబు అసిస్టెంట్ లైన్మెన్లు జగన్ కుమార్ జేఎల్ఎం రైతులు తదితరులు పాల్గొన్నారు

## సార్లు స్పందించారు...రోడ్డు పక్కన తుమ్మలు పిచ్చి మొక్కలు తొలగింపు



జనం సాక్షి రామగిరి:రామగిరి మండలం రత్నాపూర్-రాంనగర్ మధ్య ఉన్న ప్రధాన రహదారిలో రోడ్డు పక్కన పెరిగిన తుమ్మలు పిచ్చి మొక్కలను శుక్రవారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో తొలగించారు. స్పెషలాఫీసర్ సార్/ సెక్రటరీ సార్...దసరా పోయింది సార్... దీపావళి వస్తుంది సార్... కనీసం గ్రామంలో రోడ్డ పక్కన తుమ్మలు, పిచ్చి మొక్కలు భారీగా చేరాయనిమాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ఫొటోలతో వాట్సప్ గ్రూపులలో విన్నవించారు.ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించడం లేదు. ప్రమాదాలు జరుగుతు న్నాయి. జరా వీటిని తొలగిస్తారా! సార్లు అని కోరడం జరిగింది. దీనికి స్పందించిన స్పెషలాఫీసర్, మండల వ్యవసాయ అధికారి చింతం శ్రీకాంత్, గ్రామ పంచాయితీ కార్యదర్శి గంగుల సంతోష్ లు జే.సి.బీ ద్వారా వీటిని తొలగించారు.

## ఇస్రో సందర్శకునకు ఏకైక విద్యార్థి

### అద్భుత ప్రదర్శన, అభినందించిన ఉపాధ్యాయ బృందం



గాంధారి, అక్టోబర్ 17 జనం సాక్షి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఇస్రోసందర్శనకు మండలంలోని పేట్ సంగెం ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని జి.శరణ్యఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కుమార స్వామి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన జీకే పరీక్షల్లో అద్భుత ప్రదర్శన కనబరిచి ఇస్రో సందర్శనకు తమ విద్యార్థిని ఎంపికవ్వడం గర్వించదగ్గ విషయం అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యాపక బృందం, గ్రామస్తులు విద్యార్థిని శరణ్యను ప్రత్యేకంగా అభినందించారు.

## నేత్రాలు సేకరణ

ఎడపల్లి, అక్టోబర్ 17 ( జనంసాక్షి ) : ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన కంబెడి గంగాధర్ (60) మృతి చెందగా ఆయన నేత్రాలను శుక్రవారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఎడపల్లి ఆధ్వర్యంలో లయన్స్ ఐ హాస్పిటల్ బోధన్ సహకారంతో నేత్రాలను సేకరించారు.

## కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన బోధన్ సబ్ కలెక్టర్



**బోధన్, అక్టోబర్ 17 ( జనంసాక్షి )** : బోధన్ మండలం సంగం, భవానీ పేట్ గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బోధన్ సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తాగునీటితో పాటు గన్ని బ్యాగులు, లారీలు, తేమశాతం సూచించే మీటర్లు, వేయింగ్ మిషన్లను అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతీ రైతు సీరియల్ నంబర్‌ను రిజిస్టర్‌లో సరిగ్గా నమోదు చేయాలని, మాయిశ్చర్ కంటెంట్‌ను తనిఖీ చేసి వెంటనే లారీలలో లోడ్ చేయాలని, కొనుగోలు కేంద్రాలలో తగినంత హమాలీలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి లారీ పంపినప్పుడు ట్రక్ షీట్‌ను తయారు చేయాలని, పంపిన వరికి సంబంధించిన అభ్యర్థనలను పొందడానికి రైస్ మిల్లులతో క్రమం తప్పకుండా ఫాలో-అప్ చేయాలని, రసీదులు అందిన వెంటనే ఓపిఎమ్మెస్ యాప్‌లో బిల్లులను వెంటనే తయారు చేయాలని ఆదేశించారు. ఆయన వెంట సహకార సంగం సహకార సంఘం కార్యదర్శి అశోక్ కుమార్, రైతులు ఉన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

### ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు



**పిట్లం అక్టోబర్ 17(జనం సాక్షి)**జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి క్రీడా పోటీలు జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ప్రారంభించారు.అనంతరం క్రీడాకారుల గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి అని,క్రీడలపై విద్యార్థులు దృష్టి సారించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ చికోటి మనోజ్ కుమార్,వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి,మండల అధ్యక్షుడు జంబిగే హన్మండ్లు, సీనియర్ నాయకుడు అడ్వకేట్ రాంరెడ్డి,మోహన్ రెడ్డి,సోసైటి వైస్ చైర్మన్ వెంకటరెడ్డి, మండల తాసిల్దార్ రాజా నరేందర్ గౌడ్,ఎంపీడీవో రఘు,మండల విద్యాధికారి దేవి సింగ్,మండల నోడల్ అధికారి రమణారావు,నాయకులు, బొడ్ల రాజు,శివ,ఇమ్రోజ్,రెడ్ క్రాస్ సభ్యులు సంజీవరెడ్డి,గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుహరిసింగ్,శ్రీనివాస్ సూరి, శ్రీలత,అనురాధ,పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు. అనంతరం పాఠశాలల వారీగా మార్చిపాస్ట్ నిర్వహించి క్రీడా పోటీలను ప్రారంభించడం జరిగింది.ఈ క్రీడా పోటీలు అండర్ 17,అండర్ 14, బాలురు,బాలికల ఖోఖో, కబడ్డీ ,వాలిబాల్,అథ్లెటిక్స్ రెండు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## చట్టబద్ధంగా 42% బీసీలకు రిజర్వేషన్ ఇవ్వాల్సిందే



**గాంధారి, అక్టోబర్ 17 (జనం సాక్షి)**మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘ నాయకులు శుక్రవారం రోజున విలేకరుల సమావేశంలో మాట్లాడారు...42% బీసీ రిజర్వేషన్ అమలుపై రాష్ట్ర బంద్ పిలుపు మేరకు 42% బీసీ రిజర్వేషన్ అమలుకు డిమాండ్ చేస్తూ, గాంధారి మండల బీసీ సంఘం ఆధ్వర్యంలో శనివారం 18వ తేదీన రాష్ట్ర బంద్ లో భాగంగా గాంధారి పట్టణం బంద్ ను విజయవంతం చేయాలని పిలుపునిస్తోంది.నేటి బంద్ విజయవంతం కావడానికి అన్ని రకాల వ్యాపార, వాణిజ్య, సంస్థలు పాల్గొనాలని రాజకీయ పార్టీలు, కులసంఘాలు, ప్రజా ప్రతినిధులు, యువజన సంఘాలు, కుల సంఘాలు, నేటి బంద్‌కు మద్దతు తెలపాలని కోరుతున్నాం. నేటి బంద్‌ను, శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించాలనే సంకల్పాన్ని గాంధారి మండల బీసీ సంక్షేమ సంఘం వ్యక్తం చేస్తోంది. ఈకార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## మేనూర్‌లో విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక



**బిచ్కుంద అక్టోబర్ (జనంసాక్షి)** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలో గలమద్నూర్ మండలంలోని మేనూర్ గ్రామంలోని సబ్‌స్టేషన్ ఆవరణంలో శుక్రవారం ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక సి జి ఆర్ ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమస్యల పరిష్కార వేదిక లో విద్యుత్ వినియోగదారులు ఉన్నత అధికారుల దృష్టికి పలు సమస్యలు తీసుకువచ్చారు. సమస్యల పరిష్కార వేదిక ఉన్నట్లు ఏ ఒక్క అధికారి కూడా సమాచారం ఇవ్వలేదని, వినియోగదారులంతా అధికారుల తీరుపై అగ్రహం వ్యక్తం చేశారు. వినియోగదారుల విన్నపాన్ని స్పందిస్తూ సిజిఆర్ఎఫ్ చైర్ పర్సన్ ఎరుకల నారాయణ ట్రాన్స్కో ఏ ఈ లకు వినియోగదారులు మీపై చేసిన ఆరోపణ నిజమేనా అని ప్రశ్నించారు. దీంతో వారు కూడా సరైన సమాధానం ఇవ్వకపోవడం ఇలాంటి వేదిక పెట్టిందే సమస్యల పరిష్కారం కోసం అని, అలాంటి సమాచారం ఎందుకు ఇవ్వలేదని చైర్ పర్సన్ అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి తప్పులు మరొక్కసారి జరగకుండా చూడాలని, లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. వినియోగదారులకు చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రతి సోమవారం ప్రతి ఏ ఈ ఉన్న సబ్ స్టేషన్ల పరిధిలో ప్రజా వేదిక జరపడం జరుగుతుందని, వినియోగదారులు తమ సమస్యలను ప్రజా వేదికలో జరుపుకోవాలని సూచించారు. ఈ నేపథ్యంలో వినియోగదారులు చైర్పర్సన్ తో మాట్లాడుతూ ప్రతి సోమవారం ట్రాన్స్కో ఏఈలచోట ప్రజా వేదిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు ఇంతవరకు తెలియదని, అధికారులు ఎందుకు తెలపలేదని ప్రశ్నించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా వేదిక కార్యక్రమాలు ఎందుకు జరపడం లేదని, అధికారులు తీరుపై చైర్ పర్సన్ అగ్రం వ్యక్తం చేశారు. ప్రతి సోమవారం ప్రజా వేదిక ఉన్నట్లు పత్రికల పరంగా తెలియజేయాలని ఆదేశాలు జారీ చేశారు.

## కామారెడ్డి జిల్లా ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ నిర్వహణ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా ఏఐటీయూసీ. జిల్లా కౌన్సిల్ నిర్వహించడం జరిగింది. ఈ కౌన్సిల్ సమావేశానికి. ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వై . ఓమయ్య హాజరు కావడం జరిగింది ఈ కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాల రాస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటికి కింద రాష్ట్ర ప్రభుత్వాలు అంబానీ ఆదానిలకు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కార్మిక చట్టాలను భారతదేశంలో తీసుకువచ్చి కార్మికులకు కనీస వేతనాలు కనీస కార్మిక హక్కులు చట్టాలను కార్పొరేట్ అంబానీ ఆదరణ అప్పచెప్పారని ఆయన అన్నారు. భారతదేశంలో తెలంగాణలో విద్యా వైద్యం ఉపాధి రంగాల్లో 10:00 గంటలు 11 గంటలు పనిచేయించుకుని కార్మికుల శ్రమదోడికి గురవుతున్న కార్మికుల సమస్యలు పట్టించుకోవడంలేదని కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు గత 12 సంవత్సరాలుగా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పనిచేస్తున్నారని ఆయన అన్నారు. కార్మికులు కనీసం పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం పొందే పరిస్థితి లేదని కేవలం ఉన్నత వర్గం కోసం కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని అదే బాటలో రెండు సంవత్సరాలు దగ్గర పడుతున్న రాష్ట్ర ప్రభుత్వం అదేవిధంగా కార్మికుల సమస్యలు గాలికి వదిలి ఒక అడుగు ముందుకేసి రాష్ట్ర ప్రభుత్వం కూడా కార్మిక సమస్యలు పట్టించుకోవడం లేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని పిఎఫ్ పిఎస్ఐ సౌకర్యం కల్పించాలని పని భద్రత కల్పించాలని కనీస కార్మికుల హక్కులను కల్పించాలని అసంఘటిత కార్మికులను ప్రభుత్వం గుర్తించాలని కార్మికులకు కలిస వేతనాలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు. బి బాలరాజ్. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పసుల బాలరాజ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎల్ దశరథ్. ఏఐటీయూసీ. జిల్లా నాయకులు ఎండి రఫీక్, ఎం శ్రీనివాస్, నర్సింగ్ రావు, అశోక్, రవి, సోఫియా, సంగీత, సాయిలు, ఎం శ్రీనివాస్. ప్రవీణ్, . జి రాజు, ఆర్ లక్ష్మణ్, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బీసీ ఉద్యమకారుల బంద్‌కు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సంపూర్ణ మద్దతు

### సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కామారెడ్డి జిల్లా కార్యదర్శి పి రామకృష్ణ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 (జనం సాక్షి) తెలంగాణ రాష్ట్రంలో బీసీ వర్గాలకు 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ బిల్లును గవర్నర్ రాష్ట్రపతి ఆమోదించని వైఖరిని నిరసిస్తూ జీవో నెంబర్ 9 ఆర్డినెన్స్ పై రాష్ట్ర హైకోర్టు స్టే విధించడానికి వ్యతిరేకిస్తూ రాష్ట్రంలోని బీసీ సంఘాల ఐక్యంగా అక్టోబర్ 18న ఇచ్చిన రాష్ట్ర బంద్ కు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ సంపూర్ణ మద్దతిస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పి రామకృష్ణ తెలపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ ఆర్థిక రాజకీయ సాంఘిక అసమానతల కారణంగా 1952లో రాజ్యాంగ నిర్మాణ కర్తలు రిజర్వేషన్లు రాజ్యాంగంలో పొందుపరిచారు ఏ మేరకు ఆయా వర్గాలకు సాంఘిక ఉపశమనం కొంత కలిగింది ఉద్యోగాలలో విద్యలో రాజకీయ పదవులలో కొంత భాగం లభించింది దానికి సామాజిక పొందికలో కొంత భాగం అయ్యారని వారు అన్నారు. ఈ సామాజిక న్యాయ కోణంలో కొంత ఉపయోగం జరిగిందని అయితే దీనికి సంపూర్ణ సామాజిక న్యాయం జరగడం లేదన్నారు. అయితే ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలు అందులోని మరింత వెనుకనున్న వారికి సామాజిక న్యాయం జరగాలి దానికి ఆయా జనాభా ప్రాతిపాదికగా వర్గీకరణ జరిగి అన్ని ఉపాధి ఉద్యోగాలు విద్య రాజకీయ పదవుల రంగాలలో తగిన భాగస్వామ్యం అందుకోగలగాలి అని ఆయన అన్నారు. 42% శాతం రాజకీయ రిజర్వేషన్ కోసం బీసీ వర్గాలు ఐక్యంగా చేస్తున్న కార్యక్రమాలను సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పందా క్రియాశీలకంగా బలపరుస్తున్నామని, ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు ఏ ప్రకాష్,జి సురేష్ ,నారాయణ ,రాజు, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు వ్యతిరేకంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలు



## తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 (జనం సాక్షి)**రైతాంగ వ్యతిరేక విధానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్నాయని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ అన్నారు.కామారెడ్డి పట్టణంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా ఉపాధ్యక్షులు వాగ్మారే సురేష్ గొండ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా శోభన్ మాట్లాడుతూ. వానాకాలం సీజన్ లో రైతులకు రుణాలు మంజూరు చేయడంలో బ్యాంకర్లు పూర్తిగా వెనకబడ్డారని అన్నారు.రైతులు ప్రవేటులో అధిక వడ్డీకి అప్పులు చేసి పంటలు సాగు చేయాల్సి వస్తుందని అన్నారు.వానాకాలం సీజన్లో బ్యాంకుల ద్వారా రూ. 54,480 కోట్ల పంట రుణాలు పంపిణీ చేస్తామని రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ ప్రకటించిందని,కానీ రూ. 44,438 కోట్లు రుణాలను మాత్రమే రైతులకు అందజేశారని అన్నారు. రుణమాఫీ పథకం వర్తించని రైతులకు మాత్రమే పంట రుణాలు అందజేసి, రుణమాఫీ పొందని రైతులకు మంజూరు చేయలేదని అన్నారు. రిజర్వుబ్యాంకు ఆదేశాల ప్రకారం 18 శాతం ఇవ్వాల్సిన పంట రుణాలు 10 శాతం మాత్రమే ఇస్తున్నారు. రుణ ప్రణాళికను ప్రకటించి బ్యాంకులు రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.2లక్షల రుణమాఫీ పూర్తిగా అమలు చేయకపోవడం వలన రైతాంగం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలతో 2.50 లక్షల ఎకరాల్లో పంట నష్టాలను ప్రభుత్వం అంచనా వేసి పరిహారం చెల్లించకపోవడం విడ్డూరమని అన్నారు, బెల్లంపల్లి నియోజకవర్గంలోని రైతులపై ఫారెస్ట్ శాఖ దౌర్జన్యాలు ఆపాలని కోరారు.ధరణిలోని లోపాలను ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడుస్తున్నప్పటికీ పరిష్కారం కాకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని, కాలయాపనను నివారించి భూభారతి చట్టంలో సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రభుత్వం రైతాంగానికి ఉపయోగపడే విధంగా పంటల బీమా పథకాన్ని రూపొందించాలని అన్నారు. క్వింటాల్ పత్తికి రూ.475, వరికి రూ.500, కందులుకు రూ.400, సోయాకు రూ.450, జొన్నలుకు రూ.400, మొక్కజొన్న రూ.330 బోనస్ ఇస్తానని ఎన్నికల మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ ప్రకటనను అమలు చేయాలని అన్నారు. కౌలు రైతులకు ఇచ్చిన వాగ్ధానాలను అమలు చేయాలని కోరారు. కేంద్రం ఆయిల్ పామ్ పై దిగుమతి సుంకాలను 27.5 నుంచి 16.5 శాతానికి తగ్గించిందని అన్నారు. 2018 మార్చిలో దిగుమతి సుంకాలు దాదాపు 44శాతం ఉండడంతో దేశీయ రైతులకు గిట్టుబాటు ధరలు లభించాయని, ఇప్పుడు సుంకాలు తగ్గించడంతో రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదముందని అన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని దిగుమతి సుంకాలను మళ్ళీ 44 శాతానికి పెంచాలని కోరారు. ఆయిల్ పామ్ గెలలకు టన్నుకు రూ.25 వేల కనీస మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం రాష్ట్రాల హక్కుగా ఇచ్చిన సహకారాన్ని బీజేపీ కేంద్ర ప్రభుత్వం తన చేతుల్లోకి తీసుకుంటుందని అన్నారు. ఎఫ్పిఓ ద్వారా మొత్తం రైతాంగాన్ని కంపెనీలకు, బడా వ్యాపారులకు అప్పగించే విధంగా సహకార విధానాన్ని రూపొందించారని అన్నారు. సహకార రంగాన్ని కాపాడుకొని రైతుల ప్రయోజనాలు కాపాడుకునే విధంగా అభివృద్ధి చేసుకోవాలని అన్నారు.పత్తి కొనుగోలు కేంద్రాలు కేంద్ర ప్రభుత్వ విధానాల వలన భవిష్యత్తులో ఉండవని, వ్యాపారులకే రైతులు పత్తిని అమ్మాలని, కనీస మద్దతు ధర కంటే వ్యాపారులు తక్కువ ధర చెల్లిస్తే ఆ మధ్య ఉన్న వ్యత్యాసాన్ని పూడ్చడానికి ఎంఎస్పీలో గరిష్టంగా 15 శాతాన్ని కేంద్రం చెల్లిస్తుందని, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పత్తి కొనుగోలు నుండి తప్పుకుంటుందని అన్నారు. పత్తి ధరల వ్యత్యాస చెల్లింపుల పథకం పీడీపీఎస్ రైతులకు నష్టదాయకమని అన్నారు. పత్తి దిగుమతులపై 11 శాతం సుంకాలను రద్దు చేయాలనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశీయ మార్కెట్లో పత్తి ధర పతనం అవుతుందని అన్నారు. రైతులు మరిన్ని కష్టాలు, అప్పుల పాలవుతారని తెలిపారు. సి2ం50 శాతం కన్నా రూ.2,365 తక్కువగా కనీస మద్దతు ధర రూ.7,710 ఉందని అన్నారు. రైతుల ఆత్మహత్యల్లో పత్తి రైతుల ఆత్మహత్యలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. రైతులు పండించిన పత్తి గిట్టుబాటు ధర లేక అప్పుల పాలు అవుతున్నారని అన్నారు. ఆత్మహత్యలు చేసుకోవడం నిత్యం చూస్తున్నామని అన్నారు.దిగుమతి సుంకం ఎత్తివేస్తూ కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం ప్రమాదకరమని అన్నారు.ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకల సుధాకర్, గైని సాయిలు, నాయకులు సాలావత్ నారాయణ నాయక్, భానవత్ దేవ్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి ఫుట్ బాల్ పోటీలకు జంగిలి మనీ మోక్ష



**మంథని, (జనంసాక్షి) :** జిల్లా సాయి అండర్ 14%-% 17 ఫుట్ బాల్ పోటీలకు జంగిలి మనీ మోక్ష అనే విద్యార్థిను ఎంపికయ్యారు. కమాన్ పూర్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న జంగిలి రమేష్ కూతురు ఆర్ ఎఫ్ సి ఎల్ లో శ్రీ చైతన్య పాఠశాలలో ఆరో తరగతి చదువుతోంది. ఎనిమిదవ కాలనీ సింగరేణి స్కూల్ మైదానంలో ఫుట్ బాల్ టోర్నమెంట్ కం సెలక్షన్ కు భారీ ఎత్తున విద్యార్థులు విద్యార్థులు రాగా ఇందులో గోల్ కీపర్ గా జంగిలి మని మోక్ష ఎంపికయ్యారు. త్వరలో పెద్దపెల్లి జిల్లా స్థాయి పోటీల్లో ఆమె గోల్ కీపర్ గా ఎంపికైంది. మనీ మోక్ష ఎంపిక పట్ల తోటి పోలీసు సిబ్బంది ఎస్సై కొట్టే ప్రసాద్ ఏఎస్ఐలు ఖలీల్ ఖాన్ రహీం తో పాటు బాబన్న తదితరులు శు భాకాంక్షలు తెలియజేశారు.

# కామారెడ్డి జిల్లా డిసిసి పదవికి ఎఐసిసి అబ్జార్వర్ ఎంపి రాజ్ పాల్ సింగ్ కరోలాకి వినతి పత్రం ఇచ్చిన బట్టెంకి బాల్ రాజు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 (జనం సాక్షి)**కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డిస్టిక్ కాంగ్రెస్ కమిటీ పదవి కొత్తవారికి అవకాశం ఇస్తామని ఎఐసిసి నుండి అబ్జర్వర్ రాజ్ పాల్ సింగ్ కరోలా ని ఢిల్లీ నుండి పంపడం జరిగింది.బహుజన సమాజ్ పార్టీ లో 15 సంవత్సరాలు గా పనిచేసి, 10 సంవత్సరాలు బీఎస్పీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులుగా చేసి 2018,2023 రెండు పర్యాయాలు 4o4 =8 మంది ఎమ్మెల్యే గా పోటీ చేసే వ్యక్తులకు బీ ఫారం లు ఇప్పించడం జరిగింది. 2024 సంవత్సరం లో జహీరాబాద్ బీఎస్పీ ఎంపీ అభ్యర్థి పోటీ చేసిన అనుభవం దృష్ట్యా కామారెడ్డి జిల్లా లో గల నాలుగు అసెంబ్లీలు కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్స్ వాడ, జుక్కల్ లలో బూత్ కమిటీ లు, సెక్టార్ కమిటీ లు వేసి కార్నర్ మీటింగ్ లు నైట్ మీటింగ్ లు పెట్టి,పల్లె నిద్రలు చేసి, మండల, అసెంబ్లీ మీటింగ్ లు పెట్టి జిల్లా స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి,ప్రజా సమస్యలపై పోరాటం చేసి, నిరంతరం ప్రజా క్షేత్రం లో గడిపిన అనుభవం దృష్ట్యా డిసిసి పదవికి అవకాశం కల్పించాలని, కోరుతూ ఢిల్లీ నుండి వచ్చిన ఎఐసిసి అబ్జార్వర్ రాజ్ పాల్ కరోలా కి అప్లికేషన్ ఇచ్చిన బట్టెంకి బాల్ రాజు.

# సీనియర్ జర్నలిస్ట్ ఉమాకాంత్ మృతి బాధాకరం

## డా నవీన్ కుమార్ గైని



**బోధన్, అక్టోబర్ 17 ( జనంసాక్షి ) :** అందరితో కలుపుగోలుగా ఉంటూ ప్రతి నిత్యం ప్రజా సమస్యలపై వార్తా కథనాలు రాస్తూ ప్రజలచే గుర్తింపును సంపాదించుకొని సీనియర్ జర్నలిస్టుగా తన సేవలను అందించిన ఆంధ్రప్రభ ఆర్సీ ఇంచార్జి ఉమాకాంత్ ఆకస్మాత్తుగా గుండెపోటుతో మరణించడం బాధాకరమని, వారి మృతి కుటుంబసభ్యులకు తీరని లోటని మేముసైతం చైర్మన్ డా నవీన్ కుమార్ గైని స్పష్టం చేశారు. గొప్ప భవిష్యత్తు ఉన్న మధ్యలోనే తనువు చలించడం బాధాకరమన్నారు. మేము సైతం స్వచ్ఛంద సంస్థ నిర్వహించే కార్యక్రమాలను ఉమాకాంత్ అభినందించేవారన్నారు. అలాగే మరెన్నో సేవా కార్యక్రమాలని నిర్వహించాలని కూడా ఉమాకాంత్ ఆకాంక్షించేవారని ఆయన గుర్తు చేసుకున్నారు. ఉమాకాంత్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు. ఎరాజ్ పల్లిలో మేముసైతం స్వచ్ఛంద సంస్థ తరుపున జర్నలిస్ట్ ఉమాకాంత్ కు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు కుప్పిరాల బాలయ్య, సంస్థ సభ్యులు పులి అనిల్, ప్రశాంత్, గంగాధర్, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

# పేకాట ఆడినవారిపై కేసు నమోదు



**నిజంసాగర్ అక్టోబర్ 17 (జనంసాక్షి)**

నిజం సాగర్ మండలంలోని అచ్చంపేట గ్రామంలో గురువారం రాత్రి పేకాట ఆడుతున్న ముగ్గురిని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ తెలిపారు. పట్టుబడిన ముగ్గురు నుండి రెండు సెల్ ఫోన్లు 1390 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మండలంలోని ఏ గ్రామంలోనైనా పేకాట ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బంద్ కు వాణిజ్య వ్యాపారస్తులు సహకరించాలి



**జనం సాక్షి రామగిరి:** సెంటినరీ కాలనీ తో పాటు అన్ని గ్రామాల్లో శనివారం జరగబోయే బీసీ రిజర్వేషన్ల కోసం బంద్ నిర్వహిస్తున్నామని, ప్రతి ఒక్కరూ సహకరించాలని బీసీ యువజన సంఘాల నాయకులు, టీఆర్ఎస్ యువజన నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం సెంటినరీ కాలనీ ప్రతి దుకాణం కి వెళ్లి బంద్ గురించి వ్యాపారస్తులకు తెలియజేశారు. 42% బీసీ రిజర్వేషన్లు వచ్చేవరకు న్యాయపోరాటం తప్పదని దీనికి వ్యాపారస్తులు మద్దతు కావాలని వారు కోరారు.

# విద్యార్థులకు సిపిఆర్ పై అవగాహన

**శంకరపట్నం అక్టోబర్ 17(జనంసాక్షి):**

శంకరపట్నం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినులకు 108 ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్ ఆదేశాలతో 108 ఈఎంటి గూడూరి సతీష్ సిపిఆర్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆకస్మికంగా గుండెపోటు వచ్చినప్పుడు ఆ మనిషిని ప్రక్కన ఉన్నవారు ఎలా బ్రతికించాలనే విషయమే సిపిఆర్ అని విద్యార్థులకు తెలియజేశారు. అపర సంజీవనిగా పిలవబడే సిపిఆర్ ప్రక్రియ ఎలా చేయాలో అనే దానిపై అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఎస్ఓ మాధవి, క్లాస్ టీచర్ సౌజన్య, 108 పైలెట్ కాజా ఖలీల్ ఉల్లా పాల్గొన్నారు.

# బిసి బందుకు బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతి

## బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కిషన్ రెడ్డి

**ముత్తారం అక్టోబర్ 17(జనంసాక్షి)** ముత్తారం నేడు తలపెట్టిన బీసీ బందుకు బిఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని ముత్తారం బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతది కిషన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్ ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు బీసీల వారి హక్కుల కోసం చేస్తున్న బీసీ బందుకు బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని వీధి వీధికి తిరుగుతూ వ్యాపార సంస్థలను పాఠశాలలను మరియు ప్రజలను బందుకు మద్దతు కోరినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు చంద్రమౌళి, ముత్తయ్య వైస్ ఎంపీపీ సుధాటి రవీందర్రావు మాజీ సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజి రెడ్డి మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు నూనె కుమార్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

### "వాసన్ ఐ కేర్ ఎఎస్టీ హాస్పిటల్లో " లోపటాకుల వల్ల కలిగిన కంటి గాయాలకు

# 15 సం. లోపు పిల్లలకు ఉచిత చికిత్స'

- వాసన్ ఐ కేర్ ఎఎస్టీ హాస్పిటల్ దీపావళి ప్రత్యేక కార్యక్రమం..
- విలేకరుల సమావేశంలో డాక్టర్ కె.మైథిలి, డాక్టర్ టి.హరిత



**కరీంనగర్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 17 (జనంసాక్షి) :** దీపావళి పండుగ సమీపిస్తున్న సందర్భంలో వాసన్ ఐ కేర్ ఎఎస్టీ హాస్పిటల్ లో పటాకుల వల్ల కలిగిన కంటి గాయాలకు 15 సంవత్సరాల లోపు పిల్లలకు ఉచిత చికిత్స చేయబడునని తెలిపారు. ఈ సందర్భంగా కరీంనగర్ లో డాక్టర్ కె.మైథిలి, డాక్టర్ టి. హరిత విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ప్రజలకు ప్రత్యేక దీపావళి శుభాకాంక్షలు తెలుపుతూ, చిన్నారుల కంటి ఆరోగ్య రక్షణ కోసం ఒక ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని ప్రకటించిందన్నారు. అక్టోబర్ 15 నుండి 24 వరకు, 15 సంవత్సరాల లోపు పిల్లలకు పటాకుల వల్ల కలిగిన కంటి గాయాలకు ఉచిత కన్సల్టేషన్, అవసరమైన శస్త్రచికిత్సలు ఉచితంగా అందించబడతాయని వారు తెలిపారు. ఈ సేవలు వాసన్ ఐ కేర్ అన్ని బ్రాంచీలలో అందుబాటులో ఉంటాయని, రోగుల నుండి కేవలం ఫార్మసీ, అనస్తీషియా, ఆప్టికల్ సేవలకే ఖర్చు వసూలు చేయబడుతుందని, మిగతా వైద్య సేవలు పూర్తిగా ఉచితమని తెలిపారు. డాక్టర్ కె. మైథిలి మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా 2023లో సుమారు 2,000 పటాకుల వల్ల కంటి గాయాల కేసులు నమోదయ్యాయని, వాటిలో 60% పిల్లలే ఉన్నారని, 10% కేసుల్లో శాశ్వత దృష్టి నష్టం జరిగిందని , వైద్య నిపుణుల ప్రకారం, దీపావళి సమయంలో జరిగే అత్యవసర కంటి గాయాల్లో సుమారు 20% పటాకుల కారణంగానే సంభవిస్తున్నాయి. వీటిలో ఎక్కువగా 15 సంవత్సరాల లోపు బాలురే ప్రభావితమవుతున్నారు. అందువల్ల, ప్రతి చిన్నారి కంటి ఆరోగ్యాన్ని కాపాడటమే ఈ సేవా కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. డాక్టర్ టి. హరిత కంటి గాయాలు నివారించడానికి పాలు సూచనలు తెలిపారు. పటాకులు వెలిగించే సమయంలో రక్షణ కళ్లజోడులు (సేఫ్టీ గాగుల్స్) ధరించాలని, పటాకులు వెలిగించే సమయంలో కనీసం 5%-%6 మీటర్ల దూరం పాటించాలని, పిల్లలు పెద్దల పర్యవేక్షణలోనే పటాకులు వెలిగించాలని, అలాగే ఇంట్లో తయారు చేసిన లేదా అనధికార పటాకులు వాడకండని, పర్యావరణానికి అనుకూలమైన సురక్షిత పటాకులు మాత్రమే ఉపయోగించాలని, పటాకులు వెలిగించేటప్పుడు దీర్ఘ అగరబత్తితో మాత్రమే వెలిగించాలని, పటాకులు తాకిన తర్వాత చేతులు కడుక్కోకుండా కళ్లను తాకవద్దని, వెలగని పటాకులను దగ్గరగా వెళ్లి మళ్లీ వెలిగించడానికి ప్రయత్నించవద్దని, ఎప్పుడూ నీరు లేదా ఇసుకతో నిండిన బకెట్ దగ్గర ఉంచుకోవాలని అన్నారు. గాయం అయితే కళ్లను రుద్దకండి, కడగకండి, ఒత్తిడి చేయకండి. కంటిలో ఏదైనా వస్తువు ఇరుక్కుపోతే తీయకండి వెంటనే వైద్యుడిని సంప్రదించాలని అన్నారు. ఈ సమావేశంలో వాసన్ హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మరింత సమర్థవంతంగా సేవలు అందించాలి

లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ, నూతన భవనం ద్వారా స్పెషల్ బ్రాంచ్ సిబ్బందికి మెరుగైన వాతావరణం లభిస్తుందని, వారు మరింత సమర్థవంతంగా సేవలు అందించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. స్పెషల్ బ్రాంచ్ సేవలు పోలీస్ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తాయని, శాంతిభద్రతల పరిరక్షణకు వారి సహకారం ఎంతో ముఖ్యమని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. నూతన భవనంలోకి మారిన స్పెషల్ బ్రాంచ్ కార్యాలయం సేవలను సీపీ అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీలు శ్రీనివాస్, వెంకటస్వామి , విజయకుమార్ , మాధవి, యాదగిరిస్వామి , వాసాల సతీష్ , శ్రీనివాస్ లతో పాటు ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, శ్రీనివాస్ లతో పాటు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# బాతుల కాపరి కరెంట్ షాక్‌తో మృతి

ముగియడంతో తెలంగాణలోకి బాతులు మేపుకొనుటకు అక్టోబర్ 12వ తేదీన తరలి వచ్చారని ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు. అదే క్రమంలో 17వ తేదీ నాగిరెడ్డిపేట్ మండలం లోని పోచారం గ్రామానికి చేరుకున్నారు. పోచారం ప్రధాన కెనాల్ ప్రక్కన బాతులు మేపుటకు వెళ్లిన సమయంలో కొన్ని బాతులు మంద నుండి విడిపోయాయి. దాంతో సయ్యద్ మహమ్మద్ భాష కుమారుడు సయ్యద్ చోటు మంద నుండి వెళ్లిపోయిన బాతులను తిరిగి మందలోనికి కలపడానికి వెళ్లగా అక్కడ ఉన్నటువంటి పొలం వద్ద సాటర్ బాక్స్ వద్ద ఉన్న వైరు బాక్సు నుండి పొలం వైపు ఉన్న కరెంటు వైర్కు సయ్యద్ చోటు తగలడంతో ప్రమాదవశాత్తు సయ్యద్ చోటు కాలుకు షాకు తగలడంతో క్రింద పడిపోవడంతో వెంటనే గోపాల్పేట్ లో ఉన్నటువంటి జెఎస్ఎం ఆస్పత్రికి మోటర్ సైకిల్ పై తరలించగా అప్పటికే సయ్యద్ చోటు చనిపోయినట్లు డాక్టర్ తెలపడం జరిగిందన్నారు. నాగిరెడ్డిపేట్ శివారులో ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి సయ్యద్ చోటు చనిపోయాడని దీనిపై ఎవరిపైన ఎటువంటి అనుమానం లేదని తండ్రి సయ్యద్ మహమ్మద్ భాష ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు.

# మృత కార్మికుల స్థూపానికి పూలవేసిన వివిధ సంఘాల నాయకులు

## ఘనంగా 22వ వర్ధంతి వేడుకలు



**యైటింక్లయిన్ కాలనీ అక్టోబర్ 17 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-2 ఏరియా జిడికె.8ఎ గనిలో 16 అక్టోబర్ 2003 సంవత్సరంలో అర్ధరాత్రి గని ప్రమాదంలో 10మంది కార్మికులు మృతికి కారకులైన అధికారులపై ఇప్పటి వరకు ఏలాంటి చర్యలు తీసుకోలేదని, ఇప్పటికైనా మృతికి కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని వివిధ సంఘాల నాయకులు యాజమాన్యాన్ని కోరారు. శుక్రవారం ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 ప్రాజెక్టు సమీపంలో 22వ వర్ధంతి సందర్భంగా 8ఎ గని మృతవీరుల స్థూపానికి పలువురు నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పకృతి విరుద్ధ స్థలాల్లో మృత్యువుతో పోరాడుతు దిన దినం గండగా గడుపుతూ గని ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల అండగా వుంటామన్నారు. అధికారులకు ఉత్పత్తి, ఉత్పాదకతపై వున్న ప్రేమ గని కార్మికులపై, వారి రక్షణపై ఏ మాత్రం లేదన్నారు. సంస్థలో పని చేస్తూ మృతి చెందిన కార్మికుల త్యాగాలను అధికారులు విస్మరించడం వారి నియంతృత్వ ధోరణికి నిదర్శమన్నారు. గని ప్రమాదంలో 10మంది కార్మికులు మృతి చెందడంపై నాడు అనేక పోరాటాలు చేసి కోర్టు ఆఫ్ ఎంక్వయిరీ వేయించడం జరిగిందని, ఇందులో అధికారుల తప్పిదం వల్లనే ప్రమాదం జరిగిందని తేలినప్పటికి ఇప్పటి వరకు ఏ ఒక్క అధికారిపై చర్యలు తీసుకోకపోవడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి ఉదయ్ హరిజన్, గని మేనేజర్ భరత్ కుమార్, సంక్షేమ అధికారి అజీజ్, టీబీజీకేఎస్ నాయకులు మాదాసు రామ్మూర్తి, ఐలి శ్రీనివాస్, బేతి చంద్రయ్య, ఏఐటీయూసీ నాయకులు జిగురు రవీందర్. ప్రకాష్, బీ. శాంసన్, ఐఎన్టియుసి నాయకులు శంకర్ నాయక్, అక్రమ్, సత్యనారాయణ రెడ్డి, సిఐటియు నాయకులు కుంట ప్రవీణ్, ఉల్లి మొగిలి, బిఎంఎస్ యాదగిరి సత్తయ్య , కుమారస్వామి, మోట పలుకుల మహేందర్, ఐరెడ్డి సంపత్ రెడ్డి, దశరథంగౌడ్, జీ. సాంబశివరావు, మామిడి తిరుపతి, దాసరి శ్రీనివాస్, రాయసమ్మయ్య, కాసేట్టి శీను తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ గూటికి కాటారం సింగిల్ విండో డైరెక్టర్

**మంథని, (జనంసాక్షి) :**



మంథని నియోజక వర్గం పరిధిలోని కాటారం మండల సింగిల్ విండో డైరెక్టర్ అంకుసాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐలి రాజాబాపు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. శుక్రవారం సాయంత్రం మంథని పట్టణంలోని రాజగృహాలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సమక్షంలో భీఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ రవికి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## ప్రతి నెల 150 కు పైగా ఫోన్స్ రికవరీ చేస్తున్న జిల్లా పోలీసులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 (జనంసాక్షి)** ఈ సంవత్సరం రూ. 2 కోట్ల 53 లక్షల విలువైన 1579 ఫోన్స్ రికవరీ చేసి బాధితులకు అందించారు. స్పెషల్ డ్రైవ్ ద్వారా 164 మొత్తం విలువ సుమారు 27 లక్షలు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల రికవరీ మొబైల్ కేంద్రంగా సైబర్ మోసాలు జరుగుతున్నాయి, ఫోన్ వినియోగించడంలో జాగ్రత్తలు పాటించాలి. బాధితులు జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చి పోగొట్టుకున్న మొబైల్ పొందవచ్చు. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, సెల్ ఫోన్ పోయినా, చోరీకి గురైనా ఆందోళన అవసరం లేదు సి ఇ ఐ ఆర్ ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా పోలీస్ అధికారి యం. రాజేష్ చంద్ర, తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూమొబైల్ ఫోన్ ప్రతి ఒక్కరికీ నిత్యావసరమైనదని, అందులో వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ వివరాలు, పాస్‌వర్డ్లు, సోషల్ మీడియా అకౌంట్లు, వ్యక్తిగత ఫోటోలు వంటి కీలకమైన డేటా ఉంటుందని ఎస్పీ తెలిపారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నవారు కేవలం పరికరాన్ని మాత్రమే కాకుండా తమ వ్యక్తిగత సమాచారాన్ని, ఆర్థిక భద్రతను కూడా కోల్పోతున్నారు అని ఆయన అన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న లేదా చోరీకి గురైన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వాలని, అలాగే సిమ్ కార్డ్ ను బ్లాక్ చేసి అదే నంబరుతో కొత్త సిమ్ తీసుకోవాలని సూచించారు. అనంతరం సి ఈ ఐ ఆర్ వెబ్‌సైట్‌లో ఐ ఎం ఈ ఐ నంబర్‌ను బ్లాక్ చేయడం ద్వారా ఫోన్‌ను సులభంగా గుర్తించి తిరిగి పొందే అవకాశం ఉందని ఎస్పీ వివరించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో ఆర్ఎస్ఐ బాలరాజు మరియు 6 మంది కానిస్టేబుళ్లతో ప్రత్యేక బృందం ఏర్పాటు చేయబడింది. ఈ సంవత్సరం ఎనిమిదో దఫాగా గత 15 రోజుల్లో ఈ బృందం 164 మొబైల్ ఫోన్లను రికవరీ చేసింది. ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు మొత్తం 1,579 మొబైల్ ఫోన్లు, సుమారు 2.53 కోట్ల విలువగలవి, బాధితులకు అందజేశాం అని ఎస్పీ అన్నారు. సి ఈ ఐ ఆర్ పోర్టల్ ప్రారంభం నుండి ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 4,026 మొబైల్ ఫోన్లు 6.45 కోట్ల విలువగలవి రికవరీ చేసి బాధితులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా 164 మొబైల్ ఫోన్ల రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన టీం సభ్యులు అందరినీ జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది. ఇప్పటి వరకు రికవరీ చేసిన మొబైల్ ఫోన్ల వివరాలు బాధితులకు తెలియజేయబడతాయి. వారు జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చి ఆర్ఎస్ఐ బాలరాజు ఫోన్ 8712686114 ని సంప్రదించి సంబంధిత వివరాలు చూపించి తమ మొబైల్ ఫోన్లను స్వీకరించవచ్చు.



# బహుజన జేఏసీ చేపట్టిన నేటి బంద్‌కు భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతు

**సుల్తానాబాద్,అక్టోబర్ 17(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా బిజెపిఅధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి ఆదేశాల మేరకు నేడు బహుజన జేఏసీ ఇచ్చిన బందు పిలుపు మేరకు బిజెపి పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించి అందులో పాల్గొంటామని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్ స్పష్టం చేశారు.అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి డిక్లరేషన్ పేరిట బిసిలకు 42శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని బిజెపి నేతలు గుర్తు చేశారు. ఇచ్చిన హామీప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం తమ మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. బిసిల చట్టప్రకారం దక్కవలసిన హక్కులు బిసిలకే చెందాలన్నారు. 18న జరగబోయే బందులో బిజెపి శ్రేణులు పెద్దఎత్తున పాల్గొని బంద్ కు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్ తెలిపారు. బిసి,డిక్లరేషన్ బంద్ కు సుల్తానాబాద్ మండలం భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మండల అధ్యక్షులు ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు యువ మోర్చా నాయకులు మహిళ మోర్చా నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మండల ప్రధాన కార్యదర్శి కొల్లూరి సంతోష్ కుమార్,జిల్లా ఓ బి సి నాయకులు చిట్టవేణి సదయ్య యాదవ్, శేఖర్ మాస్టర్, కావటి లక్ష్మణ్ యాదవ్, కారెంగుల మహేందర్ పాల్గొన్నారు.






## ముందస్తుగా బచపన్‌లో దీపావళి వేడుకలు

**యైటింక్లయిన్ కాలనీ అక్టోబర్ 17 (జనంసాక్షి) :** పట్టణములోని బచపన్ పాఠశాలలో శుక్రవారం ముందస్తుగా దీపావళి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల హెచ్ఎం సుధారాణి హాజరై లక్ష్మి విగ్రహానికి పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హెచ్ఎం మాటా ్లడుతూ దీపావళి పండుగ వెలుగులు నింపే పండుగయని, ప్రజలు ఇళ్లకు, వీధులకు దీపాలను అలకంరిస్తారని, అన్ని మతాల వారు ఈ పండుగను జరుపుకోవడం ప్రత్యేకతయని గుర్తు చేశారు. అనంతరం పిల్లల పేరెంట్స్ మంటలేని వివిధ రకాల వంటకాలు చేశారు. ఇందులో గెలుపొందిన వారికి హెచ్ఎం బహుమతులు అందజేశారు. అనంతరం చిన్నారు లతో కలిసి టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం నసీమా బేగం, కావ్య, శృతి, సంధి ప్రవంతి, మమత, వాసీమా, శైలజ, లతాశ్రీ, హరిక, అనుషా, మాధవి, సంధ్యా, పీఈటీ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



### వృద్ధులకు నిత్యావసరాలు అందజేత

**రామడుగు(జనంసాక్షి):** జాతీయ యువజన అవార్డు గ్రహీత అలువాల విష్ణు సతీమణి రమ్యకృష్ణ ప్రథమ వర్ధంతి సందర్భంగా శుక్రవారం రామడుగు మండలం వెలిచాల గ్రామంలోని స్పందన వృద్ధాశ్రమంలో వృద్ధులకు నిత్యవసర సరుకులు, బియ్యం అందించారు. కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత అలువాల విష్ణు, యువజన సంఘాల ప్రతినిధులు అంబటి వినోద్, బషీర్, బండ భగవాన్ రెడ్డి, పున్నా కనకయ్య, కోలిపాక నాగరాజు, అలువాల కరమ్ చంద్, వలెర్ల రాము, సందనవేణి భూమయ్య, ఆశ్రమ నిర్వాహకులు మంచి కట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైన 'అక్షర' విద్యార్థులు

**రామడుగు(జనంసాక్షి):** ఎస్‌జిఎఫ్ జాతీయస్థాయి కరాటే పోటీల్లో గుండి-గోపాలరావుపేటలోని అక్షర హైస్కూల్ విద్యార్థులు గుంటి శ్రీనిధి, తూడి అక్షర అత్యంత ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయికి ఎంపిక అయ్యారు. గుంటి శ్రీనిది, తూడి అక్షర ప్రథమ బహుమతి, తూడి ప్రకాష్, కమటం అద్వైత రెండవ స్థానాన్ని కైవసం చేసుకున్నారని పాఠశాల కరస్పాండెంట్ మినుకుల మునీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థు లను అక్షర హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మినుకుల రాధ, కరాటే మాస్టార్ సంకెరాజు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, తదితరులు అభినంధించారు.



## మేరా యువభారత్ ఆధ్వర్యంలో మండల స్థాయి పోటీలు

**సుల్తానాబాద్,అక్టోబర్ 17 (జనంసాక్షి) :** మేరా యువభారత్, పోటీలలో శ్రీవాణి కళాశాల విద్యార్థులు సత్తా సాధించినట్లు కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక తెలిపారు. మండల స్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. కబడ్డీ బాయ్స్ విభాగంలో మొదటి స్థానం సాధించి జిల్లా స్థాయికి ఎంపిక కయ్యారు.. అంతేకాకుండా, అథ్లెటిక్స్ లో 100 మీటర్స్ రన్నింగ్ పోటీలో బాయ్స్ విభాగంలో పానేటి శాంతి కుమార్ మొదటి స్థానం సాధించారు. భయ్యా మహేష్ ద్వితీయ స్థానం సాధించగా, గర్ల్స్100 మీటర్స్ రన్నింగ్ పోటీలో పెండెం అభి నయశ్రీ మొదటి స్థానం సాధించడం జరిగింది, నిట్టూరి అంకిత ద్వితీయ స్థానం సాధించారు. షాట్ పుట్ బాయ్స్ విభాగంలో బయ్య మహేష్ మొదటి స్థానం సాధించాడు. పానేటి శాంతి కుమార్ ద్వితీయ స్థానం సాధించారు, చెస్ పోటీలో బాయ్స్ నుంచి ద్వితీయ స్థానం ఉష్ట శివప్రసాద్ ,గర్ల్స్ నుంచి అలియా ద్వితీయ స్థానం సాధించారు. ఈ పోటీలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక అభినందించారు. ఈ పోటీలకు విద్యార్థు లను సన్నద్ధం చేసి ఈ విజయాన్ని అందించిన కళాశాల పిడి సతీష్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బండారి కమలాకర్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బాలు,అధ్యాపక బృందం పిడి సతీష్ విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.



### బందుకు సహకరించాలని బిజెపి నేతల వినతి

**సుల్తానాబాద్,అక్టోబర్ 17(జనంసాక్షి) :** నేడు జరిగే బిసి బందుకు అందరు సహకరించాలని బిజెపి నేతలు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ కూకట్లనాగరాజు స్థానిక కూరగాయల మార్కెట్లో కూరగాయల వ్యాపారులను కోరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా నేడు పార్టీలకతీతంగా బీసీలు బందు పిలుపు ఇచ్చిన సంగతి తెలిసిందే.



## ఆల్ఫోర్స్ లో ముందస్తు దీపావళి వేడుకలు

**సుల్తానాబాద్,అక్టోబర్ 17(జనంసాక్షి) :** చీకటిని నిర్మూలించి వెలుగులను నింపి విజయనందించి పండుగ దీపావళి పండుగ అని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ దీపావళి పండుగకు ఎంతో విశిష్టత ఉందని పురాతన కాలం నుంచి దీపాలు వెలిగించడంతో ఆ ఇంట్లో సిరిసంపదలు మెండుగా ఉంటాయన్నారు. అనంతరం విద్యార్థులచే లక్ష్మీదేవి పూజతో పాటు దీపావళి విశిష్టతను తెలియజేస్తూ విద్యార్థులు ప్రదర్శించిన నాటిక అందర్నీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## డంపింగ్ యార్డ్ ను పరిశీలించిన జాయింట్ డైరెక్టర్ మున్సిపల్ సంధ్య

**సుల్తానాబాద్,అక్టోబర్ 17(జనంసాక్షి) :** మున్సిపల్ కార్యాలయాన్ని జాయింట్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సంధ్య మున్సిపల్ కార్యాలయాన్ని శుక్రవారం సందర్శించగా, వారికి మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం లో పలు అంశాలపై కమిషనర్ తో చర్చించి 8వ వార్డు మార్కండేయ కాలనీ లోని డంపింగ్ యార్డు ను పరిశీలించి ,బయోమైనింగ్ కోసం కావల్సిన ఏర్పాట్లను త్వరితగతిన ఇట్టి పనిని అప్పగించిన ఏజెన్సీ సాగర్ మోటార్స్ లిమిటెడ్ వారి ద్వారా పనులు వేగవంతం చేయాలని అందుకు గాను తగు చర్యలు తీసుకోవాలని కమిషనర్ ను ఆదేశించారు.ఇందులో భాగంగా నూతన డంపింగ్ యార్డ్ స్థలం ఏర్పాటు కొరకు కమిషనర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ మేనేజర్ అలీమొద్దీన్, ఎం ఏ ఈ,రాజ్ కుమార్,ఇంచార్జీ శానిటరీ ఇన్స్పెక్టర్ రమేష్,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## బంద్ ఫర్ జస్టిస్ విజయవంతం చేయండి

**వేములవాడ రూరల్ మండల బి సి సంఘం అధ్యక్షుడు దానే తిరుపతి**

**వేములవాడ, అక్టోబర్ 17 (జనంసాక్షి):** తెలంగాణ జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు మ్యాకల పరశురాము సూచన మేరకు తెలంగాణ రాష్ట్రంలో హై కోర్ట్ బీసీల రిజర్వేషన్ 42 శాతం జి. ఓ 9 కి స్టే ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ శనివారం బంద్ విజయవంతం చేయాలని బీసీ సంఘం రూరల్ మండలం అధ్యక్షుడు దానే తిరుపతి పిలుపునిచ్చారు. వేములవాడ రూరల్ మండల బీసీ సంఘం నాయకులు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, సంపూర్ణ మద్దతు ఇవ్వాలని అన్నారు. ఈ సందర్భంగా దానే తిరుపతి మాట్లాడుతూ బీసీ వర్గాలు రాష్ట్ర జనాభాలో భారీ శాతాన్ని కలిగి ఉన్నప్పటికీ, రాజకీయ, విద్యా , ఉద్యోగ రంగాల్లో తమకు తగిన రిజర్వేషన్లు ఇప్పటికీ పూర్తిగా లభించలేదు. బీసీ రిజర్వేషన్లను విస్తరించకపోతే సామాజిక న్యాయం దెబ్బ తింటుంది, పేద బీసీ విద్యార్థులు, ఉద్యోగా ర్థులు నష్టపోతారు అని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే వరకు ఉద్యమించాలని తిరుపతి అన్నారు.




## విద్యార్థులు, అధ్యాపకులకు సీపీఆర్, అవగాహన

**సుల్తానాబాద్,అక్టోబర్ 17(జనంసాక్షి) :**
స్థానిక శ్రీవాణి జూనియర్ కళాశాల లో శుక్రవారం సుల్తానాబాద్ 108 సిబ్బంది ఆధ్వర్యంలో విద్యార్థులకు సీపీఆర్ (కార్డియోపల్మనరీ రిసిసిటేషన్) విధానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శ్రీవాణి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బాలసాని శ్రీనివాస్ సారథ్యంలో సుల్తానాబాద్ 108 అంబులెన్స్ సిబ్బంది దాసారపు సంపత్, పైలెట్ కారంగుల సంపత్ కుమార్ విద్యార్థులకు, అధ్యాపకులకు సీపీఆర్ (కార్డియోపల్మనరీ రిసిసిటేషన్) విధానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ దాసారపు సంపత్ మాట్లాడుతూ గుండెపోటు, కార్డియా కరెస్టు వంటి అత్యవసర పరిస్థితుల్లో సీపీఆర్ చేయడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు.సరైన సమయంలో సరైన విధానం ద్వారా మనం సిపిఆర్ చేసినట్లయితే ఒకరు ప్రాణాలు కాపాడిన వాళ్ళం అవుతాం.ప్రతి ఒక్కరూ సీపీఆర్ పై అవగాహన కలిగి ఉండటం చాలా ముఖ్యమని సిపిఆర్ ఎలా చేయాలనే దానిపై డెమో ద్వారా చేసి చూపించడం జరిగింది. విద్యార్థులకు, అధ్యాపకులకు అర్థమయ్యే రీతిలో వివరణాత్మక వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్,అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యం నిర్దేశించుకోవాలి

డివైఎస్ఓ అక్కపాక సురేష్, ఎ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్, ఎంఈఓ రాజయ్య

టేబుల్ టెన్నిస్ క్రీడా పోటీలు ప్రారంభం



**సుల్తానాబాద్,అక్టోబర్ 17(జనంసాక్షి) :**
విద్యార్థులు ఉన్నతలక్ష్యం నిర్దేశించుకొని పట్టుదలతో ముందుకు సాగాలని పెద్దపల్లి జిల్లా డివైఎస్ ఓ అక్కపాక సురేష్, ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్,ఎంఈఓ రాజయ్య అన్నారు.సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో శుక్రవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ జి ఎఫ్) ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా టేబుల్ టెన్నిస్ పోటీలను ప్రారంభించారు. జిల్లాలోని వివిధ పాఠశాల నుంచి 100 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని,లక్ష్యం దిశగా ముందుకు సాగాలని, గెలుపోటములు సమానంగా తీసుకోవాలని, జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా స్థాయి పోటీల్లో గెలుపొంది కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు మెడల్స్ ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా పేట కార్యదర్శి దాసరి రమేష్,ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ,వ్యాయామ ఉపాధ్యాయులు పిడి ప్రణయ్, వెంకటేష్, సత్యం, శివ, స్వప్న, సతీష్,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలలు..కళాశాలలు..
## - నిరభ్యంతర ధృవీకరణ పత్రాలు ఉంచుకోవాలి..

**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న అన్ని పాఠశాలలు, కళాశాలలు విద్యా సంస్థ నడపడానికి కావలసిన నిరభ్యంతర ధృవీకరణ పత్రం (ఎన్ఓసి)తో పాటు పారిశుద్ధ్య ధృవీకరణ పత్రం (శానిటేషన్ సర్టిఫికేట్) తప్పనిసరిగా కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీ అన్నారు.ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంకా ధృవీకరణ పత్రాలు పొందని విద్యా సంస్థల నిర్వాహకులు నిర్ణీత ధరఖాస్తు ఫారం పూరించి అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించి ఒక్కొక్క ధృవీకరణ పత్రానికి రూ.10 వేలు రుసుం చెల్లించి నగర పాలక సంస్థ కార్యాలయంలో సమర్పించినట్లయితే క్షేత్ర స్థాయిలో పరిశీలించి జారీ చేయడం జరుగుతుందని అన్నారు. తనిఖీలు నిర్వహించినప్పుడు చెల్లుబాటులో ఉన్న ఎన్ఓసి, శానిటేషన్ సర్టిఫికేట్ లేనట్లయితే జరిమానా విధించడంతో పాటు సదరు విద్యా సంస్థపై చట్ట ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.విద్యా సంస్థల నిర్వాహకులు సకాలంలో ధృవీకరణ పత్రాలు పొంది సహకరించాలని కోరారు.

## అంగరంగ వైభవంగా దసరా-దీపాలి ఉత్సవాలు

**- సింగరేణి అధికార ప్రతినిధి ముప్పిడి రవీందర్‌రెడ్డి..**

**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి జవహర్‌లాల్‌నెహ్రూ స్టేడియం లో ఆదివారం సాయంత్రం 6 గంటల నుంచి దసరా - దీపావళి ఉత్సవాలు నిర్వహించనున్నారు.రామగుండం శాసనసభ్యులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆధ్వర్యంలో సింగరేణి యాజమాన్యం, రామగుండం మున్సిపల్ కార్పోరేషన్, ఎన్టీపీసీ సౌజన్యంతో అంగరంగ వైభవంగా నిర్వహించనున్నామని సింగరేణి అధికార ప్రతినిధి ముప్పిడి రవీందర్‌రెడ్డి తెలిపారు.స్టేడియంలో సినీ ప్రపంచాన్ని తలపించే విధంగా భారీ సెట్టింగ్స్,సినీ,మిమిక్రీ స్టార్ శివారెడ్డి, సినీ నటుడు అలీ, గాయని గీతా మాధురి, జబర్దస్త్ బుల్లెట్ భాస్కర్ టీం, గోవింద డాన్స్ గ్రూప్ వారి పాటలు, డాన్స్‌లు వివిధ ప్రధాన వినోద కార్యక్రమాలు అందరినీ అలరించే విధంగా అద్భుతమైన ప్రదర్శనలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు.ప్రధానమైన కార్యక్రమంలో ఘనమైన భారీ రావణ దహనం కార్యక్రమం, ఆకాశాన్ని అంటుకునే విధంగా తారాజువ్వల పటాకుల ప్రదర్శన, మిరుమిట్లు గొలిపే విద్యుత్తు కాంతుల వెలుగులు, తెలంగాణ రుచుల సమ్మేళనాలు, పలురకాల ఫుడ్ స్టాల్స్, ఆకర్షణీయమైన ఎగ్జిబిషన్ స్టాల్స్, అలరించే విధంగా పలు వినోద విన్యాసాలు,స్పెషల్ కాంఫ్ ఫైర్ తదితర నెలకొల్పడం జరుగుతున్నదని తెలిపారు.ఈ కార్యక్రమాలలో రామగుండం పట్టణ ప్రజలు, సింగరేణి ఉద్యోగులు,యూనియన్ ప్రతినిధులు, అన్ని సంఘాల నాయకులు, ఎన్‌టిపిసి ఉద్యోగులు,కుటుంబ సభ్యులందరూ వేలాది సంఖ్య లో పాల్గొని ఈ సాంస్కృతిక వేడుకలను విజయవంతం చేయాలని ఆయన సూచించారు.

## టీబీజీకేఎస్ ఆర్‌జీ-1 జీఎం ఆఫీస్ పిట్ సెక్రటరీగా రాజకుమార్..



**గోదావరిఖని, జనంసాక్షి :**
తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) ఆర్‌జీ.వన్ ఏరియా జీఎం ఆఫీస్ పిట్ సెక్రటరీగా ఉప్పరి రాజకుమార్‌ను ఉపాధ్యక్షులు వద్దేపల్లి శంకర్ నియమించారు.ఈ మేరకు గోదావరిఖనిలోని టీబీజీకేఎస్ కేంద్ర కార్యాలయంలో జరిగిన జీఎం ఆఫీస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో నిర్ణయం జరిగిందన్నారు.ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ గతంలో టిఆర్ఎస్ టీబీజికెఎస్ హయాంలో 15,000 మందికి కారుణ్య నియమకాల ద్వారా ఉద్యోగాలు లభించాయని , ప్రస్తుతం మెడికల్ బోర్డు ఎత్తివేసే కుట్ర జరుగుతుందని,గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు సమస్యల పరిష్కారంలో విఫలమయ్యాయని పేర్కొన్నారు. ఉద్యోగులందరూ కలిసి పోరాటాలకు సిద్ధం కావాలని, సంస్థ పరిరక్షణకు పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ నియామకానికి సహకరించిన అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, నూనె కొమరయ్య, పర్లపల్లి రవి, చెల్పూరి సతీష్, ఇందూరు సత్యనారాయణ,ప్రవీణ్, జలపతిరెడ్డికి రాజ్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. టీబీజీకేఎస్ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

## కృష్ణవేణిలో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ నిర్వహణ..

**గోదావరిఖని, జనంసాక్షి :**
స్థానిక అడ్డగుంటపల్లిలోని కృష్ణవేణి హైస్కూల్‌లో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ (ఎస్ఎల్‌సీ) కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో విద్యార్థులు నేర్చుకున్న అంశాలను ప్రదర్శిస్తూ ప్రాజెక్టులు ప్రదర్శించారు. ప్రతిభను వినూత్నంగా చూపించారు.ఈ వేడుకకు ప్రధాన అతిథిగా చైర్‌పర్సన్ కరస్పాండెంట్ మంజుల-శ్రీనివాస్‌రెడ్డి లీడ్ ఏఈఇ ఐశ్వర్య హాజరై విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు నేర్చుకున్న విషయాలను తల్లిదండ్రుల ముందు ప్రదర్శించడం గొప్ప అవకాశమన్నారు. పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని మంజుల-శ్రీనివాస్‌రెడ్డి అభిప్రాయపడ్డారు .ప్రిన్సిపాళు ,,ఉపాధ్యాయులు, విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారి సృజనాత్మకతను ప్రశంసించారు. విద్యార్థులు సైన్స్, టెక్నాలజీ, ఆర్ట్స్, భాషా ప్రాజెక్టులను ప్రదర్శించారు.తల్లిదండ్రులు పిల్లల ప్రతిభను చూసి ఆనందం వ్యక్తం



చేశారు.మొత్తం కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.విద్యార్థుల ప్రతిభ, ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకారంతో ఎస్ఎల్‌సీ వేడుక విజయవంతంగా ముగిసింది.

## తెలంగాణ బంద్ కు వేములవాడ న్యాయవాదుల మద్దతు

న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గుడిసె సదానందం

**వేములవాడ(జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% బీసీ రిజర్వేషన్లు రక్షించుకోవడమే ధ్యేయంగా 18న శనివారం తెలంగాణ బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు బీసీ సంఘ నాయకులు దండు వినోద్ శుక్రవారం కోర్టుకు వచ్చి మద్దతు కోరడం తో వేములవాడ న్యాయవాదుల సంఘం ఆధ్వర్యం లో కోర్టు విధులను శనివారం బహిష్కరించి మద్దతు తెలుపుతున్నట్లు న్యాయ వాదుల సంఘం అధ్యక్షులు గుడిసె సదానందం తెలిపారు.ఈ కార్యక్రంలో సీనియర్ న్యాయ వాదులు నాగుల సత్యనారాయణ, తిరుమల్ గౌడ్ ,రేగుల దేవేందర్ ,గుండ రవి, కందుల క్రాంతి కుమార్ , ఉల్లెందుల అనిల్ కుమార్,పెంట రాజు, దివాకర్ ,సుధాకర్ ,మనోహర్,అనిల్ ,మధు , శ్రీకాంత్, జెట్టి శేఖర్,జనార్ధన్ ,మల్లేష్ , మహేష్ మహిళా న్యాయవాదులు జక్కుల పద్మ, బూర సరిత తదితరులు పాల్గొన్నారు.



## అక్రమంగా ఇసుక రవాణా..

### రెండు ట్రాక్టర్ల సీజ్

**రామడుగు (జనంసాక్షి):**
రామడుగు పోలీస్ స్టేషన్ పరిధిలోని మోతే,వన్నారం వాగుల నుంచి ఇసుకను



అక్రమంగా తవ్వి వివిధ గ్రామాలకు తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను శుక్రవారం రామడుగు ఎస్.ఐ రాజు తన సిబ్బందితో కలిసి స్వాధీనం చేసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక తవ్వడం లేదా రవాణా చేయడం చట్ట విరుద్ధమని, ఇలాంటి అక్రమ చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# బీసీ బంద్ విజయవంతం చేయండి..

## బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోమళ్ల మహేష్..



**గోదావరిఖని, జనంసాక్షి :**
రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల అమలుపై ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తూ రాష్ట్ర బీజేపీ పిలుపు మేరకు బీసీ బంద్‌ను విజయవంతం చేయాలని పెద్దపెల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రతినిధి కోమళ్ల మహేష్ పిలుపునిచ్చారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్ శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ రాష్ట్ర నాయకత్వం..జిల్లా అధ్యక్షులు కర్రు సంజీవరెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా పదాధికారుల సమావేశం బీసీ బందుకు మద్దతుగా తీర్మానం చేయడం జరిగింద న్నారు. 42శాతం రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ కుటిల రాజకీయాలు చేసిందని, కేవలం ఎన్నికల కోసం హడావుడిగా లోపబూయిష్టంగా ఉందన్నారు. జీఓ 9ను నోటిఫికేషన్ నాడు విడుదల చేసి ఈ జీవో కోర్టులో స్టే వచ్చే విధంగా వ్యహరించిన కాంగ్రెస్ కుటిలనీతి బీసీల విషయంలో బట్టబయలు అయ్యిందని, బీసీ రిజర్వేషన్ అమలు అయ్యే వరకు బీజేపీ అండగా ఉంటుందని అన్నారు. బీసీల హక్కుల కోసం బీజేపీ నిరంతరం పోరాటం చేస్తోందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో 57శాతం వున్న బీసీ కులాల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధి ఏమిటో ప్రజలందరూ గమనిస్తున్నారని, నిజంగా బీసీలపై వివక్ష ఏ రకంగా వుందో ఉదాహరణకు రాష్ట్ర మంత్రి వర్గంలో ఎంతమంది బీసీలు వున్నారో తెలుస్తుంద న్నారు. బీజేపీని విమర్శిస్తున్న కాంగ్రెస్ నాయకులకు కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వంలో 27 మంది బీసీ మంత్రు లు కనబడటంలేదన్నారు. దేశ ప్రధాని బీసీ బిడ్డను చేసిన బీజేపీ ముమ్మాటికీ బీసీ ప్రభుత్వమే అని అన్నారు. బీసీ రిజర్వేషన్ సాధనకై బీసీ సంఘాలతో కలిసి బంద్‌ను విజయవంతం చేయడానికి బీజేపీ ప్రతి కార్యకర్త పాల్గొనాలని అన్నారు. ఈ విలేక రుల సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేరుగు హన్మంత్‌గౌడ్, అసెంబ్లీ కో-ఆర్డి నేటర్ కొండపర్తి సంజీవ్, ఎస్సీ మోర్చా నాయకులు జక్కుల నరహరి, మచ్చ విశ్వాస్,మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్, ఐత పవన్‌కుమార్, మాదారబోయిన రాకేష్, సిలివెరీ అంజి, అందె రాజ్‌కుమార్, జనగామ శివరాం,ఇరుగురాల శివ, బియ్యాల మహేం దర్, తోకల రాజు, గాదె రాజమల్లు, చెన్నూరి రమేష్, కాంపెల్లి రఘు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై బీజేపీ రెండునాలుకల ధోరణి: సీపీఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య




**గోదావరిఖని, జనంసాక్షి :**
బీసీలకు 42శాతం రిజర్వేషన్లను బీజేపీ రెండునాలుకల ధోరణిగా వ్యవహరిస్తుందని సీపీఎం పార్టీ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి వై.యకయ్య అన్నారు. అరెస్టులు చేసినంత మాత్రాన ఉద్యమాలు అగవని సమస్యల పరిష్కారం ఒక్కటే మార్గమని అన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్స్ అమలు కోసం శు క్రవారం ఛలో రాజ్‌భవన్ కార్యక్రమంలో గవర్నర్‌కు మెమోరాండం ఇవ్వడానికి వెళ్లిన సీపీఎం పార్టీ రాష్ట్ర నాయకత్వానికి టైం ఇవ్వకుండా వారిని నిరంకుశంగా అరెస్ట్ చేయడం ఖండిస్తున్నామన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్ట్) ఆధ్వర్యంలో గోదావరిఖని పట్టణం మెయిన్ చౌరస్తాలో బీసీలకు 42శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలని నిరసన కార్యక్రమం చేశారు. కేంద్రంలో బీసీ రిజర్వేషన్ల బిల్లును,ఆర్డినెన్స్‌ను అడ్డుకుంటు మరోపక్క 18న బీసీ జేఏసీ ఇచ్చిన బందు పిలుపు కు మద్దతు తెలియచేయడం సిగ్గుచేటు అన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్స్ అమలుచేయడం కేంద్రానిదే పూర్తి బాధ్యత అన్నారు. కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు అఖిలపక్షంవేసి ఢిల్లీ కేంద్రంగా పోరాటం చేయాలని ఈ పోరాటానికి సీపీఎం పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని అన్నారు. భవిషత్‌లో సీపీఎం పార్టీ క్రిందిస్థాయి నుంచి ఉద్యమాలు చేపడుతుందని ఈ కార్యక్రమాలలో బీసీలు బీసీ సంఘాలు పూర్తిస్థాయిలో పాల్గొనాలని..మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పెద్దపల్లి జిల్లా సెక్రెటరియట్ మెంబర్స్ వేల్పుల కుమారస్వామి, ఏ.మహేశ్వరి, జిల్లా కమిటీ సభ్యులు మెదరి సారయ్య, యం.భాగ్యలక్ష్మి, పి.భాస్కర్, ఎస్.కృష్ణకుమారి, వి.పావని, జి.ప్రమీల,ఫేర్విన్, బి.పద్మ పాల్గొన్నారు.

## రామగుండం కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్ష పదవీకి..

### దుబాసి మల్లేష్ దరఖాస్తు..

**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా కాంగ్రెస్ అధ్యక్ష పదవీకి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దుబాసి మల్లేష్ దరఖాస్తు పెట్టుకున్నారు. దరఖాస్తును ఏఐసీసీ పరిశీలకులకు అందించారు. గత 28 సంవత్సరాలుగా మల్లేష్ కాంగ్రెస్‌లో వివిధ హెూదాల్లో పనిచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గుమ్మడి కుమారస్వామి, ఊట్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## బంద్‌లో పట్టణ ప్రజలు పాల్గొనాలి..

### బీజేపీ నాయకురాలు లావణ్య..



**గోదావరిఖని, జనంసాక్షి :**
స్థానిక సంస్థల ఎన్నికలలో బలహీనవర్గాలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ రాజ్యసభ సభ్యులు, బీసీ సంఘాల జేఏసీ కన్వీనర్ ఆర్.కృష్ణయ్య ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర బంద్ పిలుపు మేరకు కార్యకర్తలు అందరూ విస్తృతంగా బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా కార్యదర్శి సోమారపు లావణ్య తెలిపారు. ఈ బంద్‌కు వ్యాపార, వాణిజ్య, విద్యా సంస్థలు , అన్ని కుల సంఘాలు, మద్దతు పలకాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## సింగరేణిలో లాభాల బోనస్ అంటే..త్యాగాల బోనస్..

### ◆రక్త తర్పణతో 40 రోజులు నిరవధిక సమ్మెతో సాధించిన దీపావళి లాభాల బోనస్..








**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) అధ్యక్షులు టి.బి.విఠల్‌రావు,ప్రధాన కార్యదర్శి మనుబోతుల కొమరయ్య ఆధ్వర్యంలో ఆనాడు సింగరేణి వ్యాప్తంగా సమ్మె నిర్వహించి పార్లమెంటులో చట్టబద్ధత కల్పించిన నాటి ఖమ్మం జిల్లా తొలి పార్లమెంటు సభ్యులు విఠల్‌రావు ఆయన ఢిల్లీలో పోరాటం నిర్వహిస్తుంటే,సింగరేణిలో కొమరయ్య ఆధ్వర్యంలో 40రోజులు సమ్మె నిర్వహించి సాధించిన లాభాల బోనస్ నేడు సింగరేణి కార్మికులు పొందుతున్న పిఎల్ఆర్ బోనస్..అదే దీపావళి బోనస్..రష్యాకు వెళ్లి కార్మిక చట్టాలు..లాభాల్లో వాటాలను తెలుసుకొని వచ్చి సింగరేణిలో కూడా లాభాల బోనస్ కోసం పోరాటం నిర్వహించిన విఠల్‌రావు, మనుబోతుల కొమరయ్య,వంగ రాజేశ్వరరావు..బోనస్ రావాల్సిందిగా డ్రాఫ్టింగ్ నిర్వహించిన చింతల ఎల్లయ్య, ఇమామ్ అన్ని విధాలుగా లీగల్ అథారిటీగా ..లాయర్ ఆళ్లగురు ప్రసాదరావు వ్యవహరించారు. పార్లమెంటులో లాభాల బోనస్ చట్ట బద్ధమైన రోజే విఠల్‌రావుకు,గురుప్రసాదరావుకు, చింతల ఎల్లయ్యకు ఆడపిల్లలు పుట్టారు. పోరుబాట ఉన్న నేపథ్యంలో అరుణ...అరుణ ఎరుపులో బోనస్ జ్ఞాపకార్థంగా ఆ ముగ్గురి ఆడపిల్లలకు అరుణ అని నామకరణం చేశారు. లాభాల బోనస్ విషయములో సింగరేణి అంతా సమ్మెతో అగ్నిజ్వాలగా మారిన తరుణంలో సింగరేణి కార్మికులు..సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కు వెన్నంటి ఉండి లాభాల బోనస్ హక్కు సాధించే వరకు బావులు లేవు..బడులు లేవు బజార్ అంతా బందుతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొత్తం విద్యుత్ శక్తి లేక అంధకారంలో సాగడంతో నాటి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సైతం ముందుకొచ్చి గని కార్మికుల పోరాటాలకు మద్దతు తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం పార్లమెంటుకు సిఫారసు చేస్తూ..నాటి ఆంధ్రప్రదేశ్ పార్లమెంటు సభ్యులందరూ కామ్రేడ్ విఠల్ రావు వెంట ఉండి చట్టసభల్లో లాభాల బోనస్ అంగీకరిస్తూ గెజిట్ రిలీజ్ చేశారు. ఇది 1964లో జరిగిన బొగ్గుగని కార్మికుల వీరోచిత పోరాటానికి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) యూనియన్ సాధించిన అపూర్వ లాభాల బోనస్ కానుక..అదే దీపావళి పండుగ ముందు ఇచ్చే బోనస్..(సింగరేణిలో దీపావళి బోనస్ చెల్లింపు జరుగుతున్న సంధర్భంగా ఈ స్టోరీ) సేకరణ సోషల్ మీడియా నుంచి తొడుపునూరి రమేశ్‌కుమార్, ఏఐటియుసి ఆర్జీ.వన్ బ్రాంచి ఆఫీస్ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవిఘ్నేశ్వర-భక్తాంజనేయ దేవాలయ పునరుద్ధరణ మహెూత్సవం..



**గోదావరిఖని, జనంసాక్షి :**
పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ఐ.బి.కాలనీ లోని శ్రీవిఘ్నేశ్వర-భక్తాంజనేయ దేవాలయ పునరుద్ధరణ మహెూత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. భక్తులు అంకితభావంతో 26 సంవత్సరాల క్రితం స్థాపితమైన శ్రీభక్తాంజనేయ స్వామివారి ఆలయాన్ని అంబటి సంతోష్‌రావు- అర్చన దంపతులు సొంత ఖర్చులతో నూతన రూపంలో పునరుద్ధరించాలని నిర్ణయిం చడం సంతోషంగా ఉందని కాలనీవాసులు పేర్కొన్నారు. ఉత్సవమూర్తుల విగ్రహాలతో పల్లకిసేవ నగర సంకీర్తన నిర్వహించారు. ఉదయం నుంచి స్వామివారికి అభిషేకాలు..హెూమాలు..ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం సుందరకాండ పారాయణం, మహాపూర్ణాహుతి నిర్వహించి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. పునరుద్ధరణ మహెూత్సవ కార్యక్రమాలకు పట్టణంలోని అన్నివర్గాల ప్రజలు కుటుంబ సమేతంగా హాజరై శ్రీఆంజనేయ స్వామివారి కృపకు పాత్రులై స్వామి వారి ఆశీస్సులు పొందాలని ఆలయ అర్చకులు భాస్కరశర్మ తెలిపారు. ఈ మహెూత్సవ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్, సోమరపు లావణ్య-అరుణ్ కుమార్, కౌశిక లత-హరి, వొల్లాల సునీల-సురేష్ దంప తులు, ఆలయ ప్రధాన ఆర్చకులు భాస్కరశర్మ, శ్రీరాంబట్ల శివశర్మ, పీచర శ్రీనివాస్, డాక్టర్ జగన్‌మోహన్‌రావు, గంట రవి, కొట్టె నరేష్, గంప శ్రీను, పల్లెర్ల సత్యనారాయణ, కూడికాల కృష్ణ, కె.సంపత్‌రెడ్డి, ఏ.కొండల్‌రెడ్డి, బూర్ల రమేష్,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలను పొందారు.